జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

కావలెను
రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న
పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి
ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.
ప్రతి వాలంటీర్ కు
నెలకు Rs.25,000/-
Salary ఇవ్వబడును.
విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.
ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా
మీ ప్రాంతంలో ఉన్న పార్స్ లీడర్స్ ని సంప్రదించవచ్చు.
లేదా ఈ క్రింది నెంబర్
7660027683 కి వాట్సాప్ చేయగలరు.

సంపుటి 15 సంచిక 353 విశాఖపట్నం ఆదివారం 20 ఆగష్టు 2023 8 పేజీలు వెల : 5.00



# ఏ పవనాలు వీచేదెటు..?
## ఏపీలో పొత్తులపై హాట్ హాట్ చర్చ

అమరావతి ఆగస్టు 19: ఏపీలో పొత్తులపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. సీఎం పదవి తీసుకోవడానికి సిద్ధమేనన్న పవన్.. పొత్తులపైనా చర్చలు జరుగుతున్నాయన్నారు. వైసీపీని అడ్డుకోవడమే లక్ష్యంగా రాజకీయ వ్యూహం ఉంటుందని పదేపదే చెబుతున్న పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై మళ్లీ పొలిటికల్ డీకోడింగ్ జరుగుతోంది. అటు వైసీపీ కంటే టీడీపీ పాలన బెటర్ అంటూ పవన్ చేసిన వ్యాఖ్యలపై భగ్గుమన్నారు మంత్రి బొత్స.టీడీపీ, జనసేననా? లేక బీజేపీతో కలిసి వెళ్లడమా? అనే దానిపై చర్చలు జరుగుతున్నాయన్నారు పవన్ కల్యాణ్. ఇదే మొదటిసారి కాదు.. గతంలోనూ ఇలాంటి ప్రకటనలు చేస్తూ వచ్చారు. అయితే బీజేపీతో కూడిన ప్రభుత్వమా, టీడీపీతో కలిసిన మిశ్రమ ప్రభుత్వమా అన్నది భవిష్యత్తులో తెలుస్తుందన్న పవన్.. వైసీపీని మాత్రం గద్దె దించుతామన్నారు. ఎన్డీయేలోకి ఏయే పార్టీలు వస్తాయో కాలమే నిర్ణయిస్తుందన్నారు. సీఎం పదవి చేపట్టానికి సిద్ధంగా ఉన్నామని.. అయితే తమ అభ్యర్థులను గెలిపిస్తేనే సాధ్యమన్నారు పవన్. పొత్తులపై పవన్ మాట్లాడుతున్నా.. టీడీపీ, బీజేపీల మౌనం ఆసక్తిగా మారింది. అధిష్టానం ఆదేశాలకు అనుగుణంగానే పనిచేస్తామంటోంది బీజేపీ రాష్ట్ర నాయకత్వం. ప్రస్తుతానికి జనసేనతోనే కలిసే ఉన్నామంటున్నారు. అటు రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తున్న టీడీపీ చీఫ్ చంద్రబాబునాయుడు కానీ ఆ పార్టీ నేతలు కానీ ఎక్కడా పొత్తులపై పెదవి విప్పడం లేదు. పొత్తులుంటాయని పదేపదే జనసేన అధినేత పవన్ ప్రకటిస్తున్నా తెలుగుదేశం మౌనం పాటిస్తోంది. ఇక వైసీపీ కంటే టీడీపీ పాలన మెరుగ్గా ఉందన్న పవన్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు మంత్రి బొత్స సత్యనారాయణ. రాజకీయాల్లో రాణించాలంటే వైఎస్ జగన్‌గా కఠోర దీక్షతో ఉండాలని.. అర్థం లేని మాటలతో సాధ్యం కాదన్నారు. చంద్రబాబు పాలన కంటే టీడీపీ ప్రభుత్వం ఎందులో మెరుగ్గా ఎందో పవన్ చెప్పగలరా అని ప్రశ్నించారు బొత్స. మొత్తానికి ఏపీలో పవన్ వ్యాఖ్యలు.. వైసీపీపై విమర్శలు క్రమంగా టీడీపీ – జనసేన బంధాన్ని బలపరుస్తున్నాయంటున్నారు విశ్లేషకులు. మరి ఏం జరుగుతుందో కాలమే చెప్పాలి. మొత్తం ఏపీలో అప్పుడే ఎలక్షన్ హీట్ స్టార్టయిపోయింది. తెలంగాణలో ఎన్నికలు ముగిశాక.. ఈ వేడి మరింత ముదిరే అవకాశం కనిపిస్తుంది.

# టీటీడీ బోర్డు మెంబర్ ఎవరికి దక్కేనో..?
## తేల్చలేక తలలు పట్టుకొంటున్న పార్టీ పెద్దలు..



తిరుపతి, ఆగస్టు 19: ఆంధ్రపదేశ్ ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఇప్పుడు పెద్ద చిక్కే వచ్చి పడింది. తిరుమల తిరుపతి దేశస్థానంలోని ఆ పదవి మాకు ఇవ్వాలంటే మాకే ఇవ్వాలని ప్రెషర్ పెడుతున్నారు పార్టీలోని కొందరు నాయకులు. ఆ ఒత్తిడి కేంద్రంలో పెద్ద పెద్ద దిగ్గజాల దగ్గరి నుంచి పొరుగు రాష్ట్రాలు సమీప రాష్ట్రాల పెద్దల నుంచి వస్తుంది. వీరంతా సిఫారసులు చేస్తుంటే ఎవరికి ఆ పదవులు ఇవ్వాలి అనే దానిపై తర్జన భర్జన పడుతున్నారు అధికార పార్టీ పెద్దలు. ఆ పదవి మరేదో కాదు, ఎంతో ప్రతిష్టాత్మకమైన టీటీడీ బోర్డ్ మెంబెర్స్ పదవి. దీని కోసం ఆశావహుల సంఖ్య నానాటికీ పెరిగిపోవటం, రికమండేషన్ లిస్టు కూడా ఎక్కువై పోవటంతో టీటీడీ బోర్డ్ మెంబెర్స్ జాబితాను తయారు చేయటం తలకు మించిన భారంగా మారింది.అయితే ఇప్పటికే జాబితా సిద్దం చేయటం కోసం పలు మార్లు పార్టీ పెద్దలలో సీఎం జగన్ సమావేశం అయ్యారు. అయినా లిస్ట్ ఇంకా ఫైనల్ కాలేదు. వచ్చే రెండు మూడు రోజుల్లో జాబితా రిలీజ్ చేస్తామని సజ్జలు రామకృష్ణ రెడ్డి ఇటీవలే అన్నారు. తిరుపతి తిరుమల దేశస్థానం బోర్డ్ చైర్మన్‌తో పాటు టీటీడీ బోర్డు మెంబర్లు 25 మంది వుంటారు. తాజాగా టీటీడీ చైర్మెన్‌గా భూమన కరుణాకర రెడ్డిని నియమించిన సంగతి తెలిసిందే. ఇక మిగతా 24 మంది బోర్డ్ మెంబెర్స్‌ను నియమించాల్సి వుంది. ఈ లిస్టులో కర్ణాటక, తెలంగాణ, తమిళనాడు, మహారాష్ట్ర నుంచి ఆలయ అభివృద్ధికి పాటు పడుతున్న పారిశ్రామిక వేత్తలకు కూడా చోటు కల్పించాల్సి వుంది. ఇంతే కాక వివిధ సామాజిక వర్గాల వారికి కూడా టీటీడీ బోర్డ్ మెంబర్లుగా ప్రాతినిధ్యం కల్పించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో టీటీడీ బోర్డు కూర్పు అన్నది ఇప్పుడు కష్టంగా మారింది.కాగా, ఎమ్మెల్యే కోటాలో ఏపీ నుంచి పేర్ని నాని, ద్వారంపూడి చంద్ర శేఖర్ రెడ్డి, అలజంగి జోగారావుకి బోర్డ్ మెంబర్లుగా అవకాశం దక్కనుందని ప్రచారం సాగుతోంది. అలాగే పశ్చిమ గోదావరి జిల్లా నుంచి సుబ్బరాజు, రంగావతి.. రాయలసీమ నుంచి ఆనందరెడ్డి సహా రాష్ట్రంలోని వివిధ సామాజిక వర్గాలకు చెందిన ప్రముఖులను.. కర్ణాటక నుంచి సిద్ధరామయ్య కోటలో దేశ్‌పాండేని తీసుకోనున్నారన్న చర్చలు సాగుతున్నాయి. అయితే ఇవన్నీ ఎంత వరకు నిజమో, లేదో ఇంకా తెలియాల్సి ఉంది.

# ప్రజావేదిక శిథిలాలే ...
**2,500 కి.మీల మైలు రాయి దాటిన పాదయాత్ర**

# సైకో పాలనకు సమాధిరాళ్లు

తాడేపల్లి, : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువ గళం పాదయాత్ర ఉమ్మడి గుంటూరు జిల్లాలో పూర్తిఅయింది. 188 వ రోజు ఉండవల్లి మాజీ ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు నివాసం వద్ద నుండి లోకేష్ పాదయాత్ర మొదలు పెట్టారు. అక్కడ లోకేష్ మట్లాడుతూ, .ప్రజావేదిక శిథిలాలే సైకోపాలనకు సమాధిరాళ్లని నారా అన్నారు. జగన్ సైకోయిజానికి ప్రత్యక్షసాక్షి ఉండవల్లిలోని ప్రజావేదిక. అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలో 2019 జూన్ 25న మొదలైన కూల్చివేతల పర్వం ఇప్పటికీ కొనసాగుతూనే ఉందని 51నెలల రాక్షస పాలనలో గూడు కోల్పోయిన లక్షలాది పేదల కన్నీరు దావానలంగా మారుతోంది. ఏ విధ్వంసంతో నువ్వు పాలన ప్రారంభించావో అక్కడి నుంచే నీ

### టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శినారా లోకేష్



పతనం ప్రారంభం కాబోతోందని అన్నారు. ఈ ప్రజావేదిక శిథిలాలే మరో 9 నెలల్లో నీ అరాచక ప్రభుత్వానికి సమాధిరాళ్లు కాబోతున్నాయిరాసి పెట్టుకో జగన్మోహన్ రెడ్డీ?! అంటూ సవాల్ విసిరారు. కొండవీటి వాగు వద్ద లోకేష్ కు బోట్ అసోసియేషన్ ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు.వైసిపి ప్రభుత్వం లో తాము నష్టపోయిన తీరును వివరిస్తూ గజమాల ఏర్పాటు చేశారు.తెలుగుదేశం ప్రభుత్వం వచ్చి తమకు పూర్వవైభవం తీసుకొచ్చే చర్యలు తీసుకోవాలంటూ కృష్ణా నదిలో పడవల ప్రదర్శన నిర్వహించారు.దార్శనిడుకు చంద్రబాబునాయుడు ముందుచూపునకు నిదర్శనం కొండవీటివాగు ఎత్తిపోతల పథకం. రాజధాని ప్రాంతంలో కొండవీటి వాగు ముంపు సమస్య శాశ్వత పరిష్కారానికి మాజీముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రూ.222 కోట్లతో ఈ ఎత్తిపోతల పథకాన్ని నిర్మించారని, రికార్డు సమయంలో కేవలం 18నెలల్లో పూర్తిచేసి 2018 సెప్టెంబర్ 16న రాష్ట్రప్రజలకు అంకితం చేశారు. ఒకేరోజు ఒక టీఎంసీ నీళ్లు వచ్చినా సమర్థవంతంగా వరదను నివారించే విధంగా ఈ ప్రాజెక్టుకు రూపకల్పన చేశారని లోకేష్ అన్నారు. దివాలాకోరు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో ప్రధాన ప్రాజెక్టుల గేట్లకు గ్రీజు పెట్టలేక రైతాంగాన్ని వరదల్లో ముంచెత్తుతున్నాడని అన్నారు.నారా లోకేష్ పాదయాత్ర 2500 కి.మీ. మైలురాయిని చేరుకుంది. .మంగళగిరిలో 20వేల ఇళ్ల నిర్మాణానికి శిలాఫలకం రాష్ట్రంలో అరాచకపాలనపై సమరభేరి మోగిస్తూ 5కోట్ల ప్రజల జనగళమే యువగళమై సాగుతున్న చారిత్రాత్మక యువగళం పాదయాత్ర శనివారం మంగళగిరి నియోజకవర్గం ఉండవల్లిలో 2500 కి.మీ.ల మైలురాయి చేరుకోవడం సంతోషంగా ఉందని లోకేష్ అన్నారు.

# లడఖ్‌లో ఘోర ప్రమాదం..
## లోయలోకి దూసుకెళ్లిన ఆర్మీ వాహనం..
## తొమ్మిది సైనికుల వీరమరణం..!



లడఖ్ : లేహ్‌లో శనివారం ఘోర ప్రమాదం జరిగింది. ఆర్మీ సైనికులు వెళ్తున్న వాహనం ప్రమాదవశాత్తు లోయలోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో తొమ్మిది మంది సైనికులు వీరమణం పొందారని ఆర్మీ అధికారులు తెలిపారు. అయితే, దక్షిణ లడఖ్‌లోని నియోమాలోని ఖేరి వద్ద శనివారం సాయంత్రం ఈ ప్రమాదం జరిగినట్లు అధికారులు పేర్కొన్నారు. సంఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు.ఘటనలో మరికొంత మంది సైనికులు గాయపడ్డారు. మృతుల్లో ఎనిమిది మంది సైనికులతో పాటు ఓ జూనియర్ కమిషన్డ్ ఆఫీసర్ ఉన్నారు. ట్రక్కు కరూ నుంచి గ్యారీసన్ నుంచి లేహ్ సమీపంలోకి క్యారీకి వెళ్తున్న సమయంలో లోయలో పడిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో 34 మంది వరకు సిబ్బంది ఉన్నట్లు తెలుస్తున్నది. సాయంత్రం 6.30 గంటల ప్రాంతంలో ప్రమాదం జరిగినట్లు ఆర్మీ వర్గాలు పేర్కొన్నాయి.

# జీ20 సదస్సు మణిపూర్‌లో ఎందుకు నిర్వహించరు?: అఖిలేష్ యాదవ్



లక్నో: 'జీ20 సదస్సును మణిపూర్‌లో ఎందుకు నిర్వహించరు?' అని ఉత్తరప్రదేశ్ మాజీ సీఎం, సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) చీఫ్ అఖిలేష్ యాదవ్ ప్రశ్నించారు. అల్లర్లతో అట్టుకుతున్న మణిపూర్‌లో పరిస్థితి బాగానే ఉందన్న కేంద్ర ప్రభుత్వాన్ని ఈ మేరకు ఆయన నిలదీశారు. జీ 20 సమ్మిట్‌పై ఒక వార్తా ఛానెల్ నిర్వహించిన చర్చలో అఖిలేష్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీపై మండిపడ్డారు. జీ 20 కార్యక్రమాల ద్వారా ప్రయోజనం పొందేందుకు బీజేపీ ప్రయత్నిస్తున్నదని విమర్శించారు. అలాంటప్పుడు ఈ కార్యక్రమాలకు ఆ పార్టీనే స్పాన్సర్ చేయాలని అన్నారు. ప్రభుత్వం, పన్ను చెల్లింపుదారులు ఎందుకు స్పాన్సర్ చేయాలి? అని ప్రశ్నించారు.కాగా, మణిపూర్ పరిస్థితిపైనా అఖిలేష్ మాట్లాడారు. అక్కడ అంతా బాగానే ఉందని కేంద్ర ప్రభుత్వం చెబుతోందని, అలాంటప్పుడు జీ 20 ఈవెంట్‌ను మణిపూర్‌లో ఎందుకు నిర్వహించరు? అని కేంద్రాన్ని నిలదీశారు. ఢిల్లీ లేదా ఉత్తరప్రదేశ్‌లో నిర్వహించడం వల్ల ఎలాంటి సమస్య లేదని, ప్రస్తుతం మణిపూర్ పెద్ద సమస్య అని అన్నారు. మరోవైపు ప్రతిపక్షాల కూటమి 'ఇండియా'పై ప్రధాని మోదీ, బీజేపీ నేతలు చేసిన వ్యాఖ్యలపై అఖిలేష్ యాదవ్ ఈ సందర్భంగా స్పందించారు. తమ కూటమిని 'ఘమండియా' (అహంకారంతో నిండినది)గా పిలిచే వారే 'అహంకారంతో ప్రగల్భాలు పలికేవారు' అని విమర్శించారు.

ఆంధ్రా & తెలంగాణ రాష్ట్రాల పరిధిలో ఉన్న మండలాలలో పొలిటికల్ లీడర్స్, ప్రామినెంట్ లీడర్స్ మరియు ఎన్జీవోస్‌ల నుండి ప్రస్తుత రాజకీయ పరిస్థితుల మీద ఒక 3 నిమిషాల నిడివిగల బైట్ తీసుకుని పంపించగల సత్తాఉండి, స్వంత ద్విచక్ర వాహనం, హెచ్.డి. క్వాలిటీ ఉన్న స్మార్ట్ ఫోన్ కలిగిన అభ్యర్థులు కావలెను.
వేతనం : 15,000/- P.M. + TA DA Actual
Forward applications through WhatsApp to the following no
AP Contact
9441503772, 9000621111
TS Contact
9154958315,8886022523
మాస్టర్ కీ TV ఛానల్
Sneha TV
NEWS IS RIGHT

# రావిచర్ల గ్రామంలో ప్రతిష్టాత్మకంగా మన మట్టి - మన దేశం కార్యక్రమం





నూజివీడు, ఆగస్ట 20, ప్రజాపాలన ప్రతినిధి:నూజివీడు మండలంలోని రావిచర్ల గ్రామంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా "మన మట్టి – మన దేశం" అనే కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. మొదటగా సచివాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, దేశభక్తి గీతాలు ఆలపించారు. ఎన్ ఎస్ ఎస్ ప్రొఫెసర్ డాక్టర్ రమేష్ విద్యార్థులు సిబ్బందితో గ్రామపంచాయతీ స్థాయి, రక్షణ సిబ్బందికి సన్మానం చేయించి అనంతరం పంచ ప్రాణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కాపా శ్రీనివాస రావు మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విజయవాడలోని స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ కళాశాలకు చెందిన విద్యార్థులచే జాతీయ ప్రచారంలో భాగంగా మన మట్టి మన దేశం కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. గత కాలంలో గ్రామంలోని చెరువు వద్ద గ్రామంలోని రోడ్లకు ఇరువైపులా చెట్లను నాటడం వలన పచ్చదనం పరిడవిల్లుతోందన్నారు. గ్రామంలో 150 మొక్కలను మాట్లాడడంతో పాటు వాటి సంరక్షణ బాధ్యతను చేపట్టినట్లు తెలిపారు. ముందు తరాలకు హరితవనాలను అందించ వలసిన బాధ్యత నేటి తరం పై ఉందన్నారు. ఉత్సవాలు, ఊరేగింపులు, పెళ్లి, పేరంటం, పుట్టినరోజు... ఇలా వేడుక ఏదైనా మనం మొక్కలు నాటి సంరక్షించే కార్యక్రమాన్ని జీవితాంతం కొనసాగించాలన్నారు. స్వచ్ఛమైన ప్రాణవాయువు అందరికీ అందడం వలన ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతంగా దృఢంగా ఎదగడంతోపాటు మంచి ఆలోచనలు మంచి లక్ష్యాలతో ముందడుగు వేస్తారని తెలిపారు. తద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని సృష్టించడం సులభతరం అవుతుందన్నారు. ప్రతి ఒక్కరికి దేశభక్తి పెంపొందాలని, మనమందరం ఆవిష్కరించుకుని జాతీయ జెండాకు గౌరవంగా వందనం చేస్తామని, అలాగే జాతీయ జెండా రూపశిల్పి పింగళి వెంకయ్యను కూడా మనం స్మరించుకోవడం బాధ్యతగా గుర్తించాలన్నారు. జాతీయ నాయకులను స్మరిస్తూ, వారి పోరాట గాథలను తెలుసుకొని, వారి జీవితాలు ఆదర్శంగా మనమంతా ముందడుగు వేస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. డీన్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ ఎస్ వి కే కృష్ణకుమార్, ఎస్పీ ఏవి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు టీవీఎస్ శ్యామ్ కుమార్, దీపక్ కుమార్, విద్యార్థులు, వాలంటీర్లు పాల్గొన్నారు

## జగనన్న ఇళ్ల నిర్మాణాలలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి: జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే



వేటపాలెం, ఆగష్టు 19, ప్రజాపాలన : జగనన్న ఇళ్ల నిర్మాణా లలో నాణ్యతా ప్రమాణాలను, తప్పనిసరిగా పాటించాలని, అలాగే నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, లేనిపక్షంలో కఠిన చర్యలు తప్పవని హౌసింగ్ శాఖ అధికారులను, బాపట్ల జిల్లా కలెక్టర్ రంజిత్ భాషా, ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణమూర్తి లు ఆదేశించారు. వేటపాలెం మండలం, బచ్చుల వారిపాలెం దగ్గర, కొణిజేటి నగర్–2 గ్రామంలో, బాపట్ల జిల్లా కలెక్టర్ పి.రంజిత్ భాషాతో కలిసి, చీరాల శాసన సభ్యులు కరణం.బలరామ కృష్ణమూర్తి, జగనన్న ఇళ్ల నిర్మాణాలను పరిశీలిం చారు. నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ, జగనన్న ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, హౌసింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. పలు సలహాలు, సూచనలు అందజేశారు. అక్కడే నివాసం ఉంటున్న ప్రజలతో మాట్లాడి, వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆయా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, సంబంధిత అధికారులకు అక్కడికక్కడే ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరం: డిఎంఅండ్ హెచ్ ఓ



మచిలీపట్నం : ఆగస్ట్ 19, ప్రజాపాలన :జిల్లాలో గర్భవతులు ప్రతి ఒక్కరిని నమోదు చేసుకుని, వారికి అవసరమైన వైద్య పరీక్షలు స్కానింగ్ పరీక్షలు చేయించుకునే విధంగా పర్యవేక్షిస్తున్నట్లు,లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి గీతాబాయి అన్నారు.శనివారం డిఎం అండ్ హెచ్ ఓ కార్యాలయంలో జిల్లాస్థాయి పిసి పి ఎన్ డి టి కమిటీ సమావేశం డియం అండ్ హెచ్ ఓ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో డిఎం అండ్ హెచ్ ఓ మాట్లాడుతూ జిల్లాలో స్కానింగ్ కేంద్రాల కొత్త రిజిస్ట్రేషన్లు కోసం 3 దరఖాస్తులు, రెన్యువల్స్ 4 దరఖాస్తులు, మోడిఫికేషన్స్ 2 దరఖాస్తులు వచ్చాయన్నారు. వీటిని ఫిజికల్ వెరిఫికేషన్ నిర్వహించి, కమిటీ ఆమోదం కోసం సమర్పించినట్లు, కమిటీ ఆమోదించిందని డిఎం అండ్ హెచ్వో తెలిపారు.జిల్లాలో ఎక్కడైనా లింగ నిర్ధారణ పరీక్షలు జరుగుతున్నట్లు మా నోటీసుకు రాలేదని, స్కానింగ్ కేంద్రాలను తరచూ ఫిజికల్ వెరిఫికేషన్ చేస్తున్నట్లు, నిబంధనల ప్రకారం స్కానింగ్ కేంద్రాలు %ఖీ% ఫారంలో నియమిత కాల నివేదికలు సమర్పించేలా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.జిల్లాలో స్త్రీల లింగ నిష్పత్తి 947 గా ఉందని, ఇది రాష్ట్ర సరాసరి కంటే మెరుగ్గా ఉందన్నారు.జిల్లాలో ముఖ్యంగా నాగాయలంక అవనిగడ్డ మండలాల్లో ఆడపిల్లల శాతం కాస్త తక్కువగా ఉందని అన్నారు.ఆడపిల్లల నిష్పత్తి పెంపు చేయుటకు గాను ప్రతి డెలివరీని ట్రాక్ చేస్తున్నట్లు తెలిపారు.గర్భవతులు స్కానింగ్ పరీక్షలు ఎక్కడ చేయించారో ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు వివరాలు సేకరించి రిపోర్ట్ చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.20 వారాలు తరువాత అబార్షన్స్ అయిన కేసుల గురించి కూడా ఆరా తీసి, అందుకు కారణాలు నమోదు చేసుకున్నట్లు తెలిపారు.ఇద్దరు ఆడపిల్లలు కలిగి ఉండి మూడవ కాన్పు జరిగే కుటుంబాలపై దృష్టి సారించి వాళ్ళ మోటివ్ ఏమిటి తెలుసుకునేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.కమిటీ సూచనల స్కానింగ్ పరీక్షలు ప్రభుత్వ లేదా ప్రైవేటు ఆసుపత్రుల్లో చేయించుకున్నప్పుడు ఆసుపత్రి వివరాలతో సహా నమోదు చేసేలా చూస్తామన్నారు. సభ్యుల సమన్వయంతో స్కానింగ్ కేంద్రాల రాండం తనిఖీలు నిర్వహించేలా చూస్తామన్నారు. తద్వారా సభ్యులకు కూడా తగిన అవగాహన కలుగుతుందన్నారుమారుమూల గ్రామాలతో పాటు లంక గ్రామాల్లో కూడా అర్హులైన దంపతులకు తగిన అవగాహన కల్పించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ టి వెంకట్రావు, గైనకాలజిస్ట్ డాక్టర్ లీల ప్రియదర్శిని, పీడియాట్రీషియన్ డాక్టర్ శంకర్, డి పి ఎం ఓ సుదర్శన బాబు, కమిటీలో ఎన్జీవో సభ్యులు కే. సుశీల, ఎం. ధర్మతేజ, పి. వెంకటేశ్వరమ్మ, లీగల్ కన్సల్టెంట్ పి మస్తానమ్మ, డెమో రాజేంద్ర కుమార్ పాల్గొన్నారు.

# ఓట్ల తొలగింపులో వైసిపి అక్రమాల గుట్టురట్టు



పర్చూరు, ఆగష్టు 19, ప్రజాపాలన : అధికార దాహంతో అడ్డదారుల్లో రాజకీయ లబ్ధి కోసం, అధికార పార్టీ ఓట్ల తొలగింపునకు చేస్తున్న అక్రమాల గుట్టును, తెలుగుదేశంపార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు రట్టు చేశారు.ఆన్లైన్లో ఫారం 7 ద్వారా, అక్రమంగా వ్యక్తుల ప్రమేయం లేకుండా, వారి పేర్లతో పర్చూరు నియోజకవర్గంలో, వేల సంఖ్యలో దరఖాస్తు చేసిన వివరాలతో సహా, కేంద్ర ఎన్నికల సంఘానికి లేఖ రాశారు. అర్హులైన తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుల ఓట్ల తొలగింపే లక్ష్యంగా, భారీ అక్రమాలకు పాల్పడిన ఉదంతాన్ని ఆయన వెలుగులోకి తీసుకొచ్చారు. కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనలను ఉల్లంఘిస్తూ, ఆన్ లైన్ లో ఒక వ్యక్తి పేరుతో, వందల సంఖ్యలో దరఖాస్తు చేయడాన్ని ఆయన ఖండించారు. ఓటరు నవరణలో అధికార పార్టీ అక్రమాలకు పాల్పడుతూ,పర్చూరు నియోజకవర్గ వ్యాప్తంగా, అర్హులైన సుమారు 7వేల ఓట్లు తొలగించాలని, ఫారం 7దరఖాస్తులను అప్లై చేశారన్నారు. ఈ విషయాన్ని బిఎల్ఎ లు, ఎన్నికల అధికారుల ద్వారా సమాచారాన్ని సేకరించారన్నారు. ఆయా గ్రామాలకు చెందిన కొందరి వ్యక్తుల ప్రమేయం లేకుండా, వారి పేర్లతో ఆయా బూత్ లలో, తెలుగుదేశం పార్టీ సానుభూతివరుల ఓట్లను తొలగించేందుకు, ఆన్లైన్ ద్వారా ఫారం7ద్వారా, భారీగా దరఖాస్తులు చేశారని వివరించారు. ఒక్కొక్క బూత్ లో ఒకే వ్యక్తి పేరుతో, వందల సంఖ్యలో ఆన్లైన్లో దరఖాస్తులు చేసిన తీరును వెల్లడించారు. పూర్తి ఆధా రాలతో అధికార పార్టీ అవకతవకలకు పాల్పడిన తీరును, ఎన్నికల సంఘం మార్గదర్శకాల ఉల్లంఘనను విశదీకరించారు. వ్యక్తుల ప్రమేయం లేకుండా, ఆయా ఓట్ల తొలగింపుకు ఎలాంటి ఆధారాలు లేకుండా, ఆన్లైన్లో చేసిన దరఖాస్తుల విచారణ నిలపాలని, కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరారు. ఫారం7 ద్వారా ఓట్ల తొలగింపులో, క్షేత్రస్థాయిలో అనేక అక్రమాలు వెలుగులోకి వచ్చాయన్నారు. ఓట్ల తొలగింపే లక్ష్యంగా సాగిన ఈ తతంగంలో, ఎన్నికల సంఘం సూచనలను ఉల్లంఘిస్తూ, అక్రమమార్గంలో ఎన్నికల లబ్ధికోసం, అవకతవకలకు పాల్పడుతున్నారన్నారు. ప్రతి 10అప్లికేషన్‌లకు ఓటిపి ద్వారా, అదే ఫోన్ నంబర్ నుండి ఈ బల్క్ అప్లికేషన్‌లు దరఖాస్తు చేశారన్నారు. ఎన్నికల విధులకు సంబంధం లేని గ్రామవాలంటీర్ల ద్వారా, నిబంధనలకు విరుద్ధంగా, దురుద్దేశంతో క్షేత్ర స్థాయిలో తెలుగుదేశం పార్టీ సానుభూతి పరుల ఓటర్ల, సమగ్ర వివరాలు సేకరించి దుర్వినియోగానికి పాల్పడుతున్నారన్నారు.ఎన్నికలు నిష్పక్షపాతంగా జరిగేందుకు, ఎన్నికల సంఘం నిబంధనలను పటిష్టం గా అమలు చేయాలన్నారు. ఓటర్ల నమోదు నియమాలు, 1960లోని రూల్ 17 ప్రకారం, ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి వ్యవధిలోగా, నిర్దే శించిన ఫారం పద్ధతిలో, దాఖలు చేయని ఏదైనా క్లెయిమ్, లేదా అభ్యంతరాన్ని తిరస్కరించాలన్నారు. పర్చూరు నియోజకవర్గ వ్యాప్తంగా, ఫా రం7 ద్వారా అక్రమ మార్గంలో, ఆన్ లైన్ ద్వారా సాక్ష్యాలు లేకుండా, పద్ధతిలో దాఖలు చేయని ఓటర్ దరఖాస్తులన్నీ తిరస్కరించాలని కోరా రు. అక్రమ పద్ధతిలో దరఖాస్తు చేసిన అభ్యంతరాలను ఈఆర్వో, బిఎల్ఓలకు, ఎఈఆర్వోలకు పంపుతున్నారని పేర్కొన్నారు. ఒక వ్యక్తి వంద లాది మంది వ్యక్తుల డేటాను సేకరించి, వారి ఓట్ల తొలగింపు కోసం, ఫారమ్ 7ను దరఖాస్తు చేయడం కష్టతరం అన్నారు. వందల సంఖ్యలో దరఖాస్తు చేసిన వ్యక్తులు, అభ్యంతరాలు, సాక్ష్యాలను, అధికారులకు సమర్పించే వరకు 'మానిప్యులేట్' ఫారమ్ 7లపై విచారణ చేపట్ట వద్దన్నా రు. అభ్యంతరాలపై సాక్ష్యాలతో వచ్చేవరకు, నిలుపుదల చేస్తే ఈ చర్యలకు పాల్పడిన వ్యక్తులు, వారి కుట్రలు ఖచ్చితంగా బహిర్గతం అవుతా యన్నారు. అర్హులైన ఓటర్లను తొలగించేందుకు, జరిగిన ఈ అతి పెద్ద కుట్రపై దర్యాప్తునకు, ఎన్నికల అధికారులను నియమించాలన్నారు. ఇటీవల కాలంలో ఓట్ల తొలగింపుల కోసం, పోలీస్ అధికారులతో కుట్రకు తెరలేపిన ఉదంతంపై, ఆధారాలతో ఫిర్యాదు చేసినట్లు ఎమ్మెల్యే ఏలూరి లేఖలో వివరించారు.

**ఆన్లైన్లో అక్రమం...పెద్ద ఎత్తున ఫారం7 దరఖాస్తులు...!?**

టిడిపి సానుభూతిపరుల ఓట్ల తొలగింపే లక్ష్యంగా, ఫారం7 లను పెద్ద మొత్తంలో దాఖలు చేశారన్నారు. ఉదాహరణకు మొహమ్మద్.రఫీ షేక్ పేరుతో 202, ప్రసన్నబాబు అట్లూరి 116, రవితేజ గర్నెపూడి 291, ప్రసన్నబాబు అట్లూరి 208, రాజేష్ తూమాటి 207, వెంకట వర ప్రసాద్ 202 ఫారం 7 దరఖాస్తులు చేసుకున్నారు.అలాగే శ్రీకాంత్ కండేపు 194 ఫారమ్ 7 లను దరఖాస్తు చేశారని, వీటితో పాటు, మరో 88 మంది పేర్లను ఉదాహరణలుగా పేర్కొన్నారు.

**ఇటీవల అధికారుల అక్రమాలపై ఫిర్యాదు...**

అక్రమ మార్గంలో అర్హుల ఓట్ల తొలగింపుకు, వాట్సాప్ గ్రూపులలో అధికార వైసిపికి అనుకూలంగా ఫారమ్ 7 దాఖలు, వేగవంతంగా రోజు వారీ తొలగింపుపై, స్థానిక పోలీసు అధికారుల కుట్రలపై, అధికారుల పర్యవేక్షణ తీరుపై, ఇటీవల ఎమ్మెల్యే ఏలూరి ఆధారాలతో ఫిర్యాదు చే శారు. ఆ తర్వాత అర్హులైన ఓటర్ల తొలగింపుకు, నూతన ఆన్‌లైన్ విధానంలో ఫైల్ చేసి తొలగించేలా, చర్యలు చేపడుతున్నారని వివరించారు. భారీ మొత్తంలో ఓట్లను తొలగించేందుకు, తెలియని వ్యక్తుల పేరు మీద, వారికి తెలియకుండా దరఖాస్తు చేస్తున్నారని తెలిపారు.

## పాత ఎడ్లంక గ్రామానికి తాత్కాలిక రహదారి నిర్మాణంకు చర్యలు



అవనిగడ్డ : ఆగస్ట్ 19, ప్రజాపాలన :ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రకటించిన వంతెన నిర్మించేవరకూ పాత ఎడ్లంక ప్రజలకు ఇబ్బంది లేకుండా కృష్ణానదిలో రహదారి నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు చెప్పారు.ఇటీవలె వచ్చిన వరదలకు కొట్టుకుపోయిన కాజ్వే ప్రాంతాన్ని ఎమ్మెల్యే సింహాద్రి,ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల రైతు విభాగపు జోనల్ ఇన్చార్జి కడవకొల్లు నరసింహారావు శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సింహాద్రి మాట్లాడుతూ వరదలకు రహదారి కొట్టుకుపోయిన నేపథ్యంలో తాత్కాలికంగా రహదారిని నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధి అధికారులను ఆదేశించారు. కొట్టుకు పోయిన తూముల ప్రాంతంలో తూములు ఏర్పాటు, రహదారి నిర్మాణంకు అవసరమైన నిధులు అంచనా వేసి పంపిస్తే వెంటనే రహదారి నిర్మించేందుకు చర్యలు చేపట్టేలా చూస్తామన్నారు.ఈ ప్రాంత ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వంతెన నిర్మించే వరకూ తాత్కాలిక రహదారిని నిర్మిస్తామన్నారు.ఈ ప్రాంత ప్రజల ఇబ్బందులు తెలిసిన వ్యక్తిగా రహదారి సౌకర్యంకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే సింహాద్రి చెప్పారు.ఈ కార్యక్రమంలో దివిమార్కెట్ కమిటీ ఛైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు,జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ,వైఎస్సార్సీపీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు,ఎంపీటీసీ ఎం ఝాన్సీరాణి,మాజీ సర్పంచ్లు సైకం బాబూరావు,నలుకుర్తి పృధ్వీరాజ్,గ్రామ కన్వీనర్ నలకుర్తి రమేష్, వైఎస్సార్సీపీ నాయకులు వెంకటేశ్వరరావు,సైకం నాగరాజు తో పాటు స్థానిక నాయకులు,సచివాలయ ఉద్యోగులు,పలు శాఖలు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రపంచ మానవత్వపు దినోత్సవ ర్యాలీ



మచిలీపట్నం టౌన్ ఆగస్టు 19 ప్రజాపాలన:మానవత్వపు విలువలు ప్రతి ఒక్కరిలో పెంపొందించాలనీ ప్రముఖ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ అన్నారు మచిలీపట్నం శనివారం ప్రపంచ మానవత్వం దినోత్సవ సందర్భంగా పద్మావతి జూనియర్ కాలేజ్ విద్యార్థులు నగరంలో కళాశాల నుండి డిఎంహెచ్ఓ కార్యాలయం వరకు నినాదాలు చేసుకుంటూ ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీనీ విద్యార్థి లంకిశెట్టి బాలాజీ జండా ఊపి ప్రారంభించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ నేటి సమాజం లో మానవతా విలువలు చిన్న తనం నుండి ప్రతి ఒక్కరూ పాటించాలని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ స్థాయిలో మానవత్వ విలువలు పాటించి మానవ సేవే మాధవ సేవ అనే తరహాలో తమ తోటి వారికి సహాయం చెయ్యాలి అని అన్నారు. పద్మావతి కళాశాల ప్రిన్సిపాల్ తలశిల దామోదర్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే తోటి వారి పట్ల ప్రేమ సేవ భావాలు ఆలవర్చుకోవలి అన్నారు. మచిలీపట్నం మానవత్వ సంస్థ అధ్యక్షులు పి సాయి కృష్ణ ప్రసాద్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో సేవ సంస్థ చైర్మన్ ఉల్లి రంగారావు, విశ్రాంత మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ కారుమురి రాజేంద్ర ప్రసాద్, పి బాపూజీ, ఐ. రామ్మోహన రావు ,ముదిగొండ శాస్త్రి, సాఫ్టవేర్ ఇంజనీర్ ఎల్.దీపక్,ఆంజనేయులు,రమణ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## పేదలకు ఇళ్ల స్థలాలు, ఇప్పించండి

గోకవరం, ఆగస్టు19 ప్రజా పాలన:తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి కలెక్టర్ వారి కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో గోకవరం మండల సమస్యలపై ఎమ్మెల్యే శ్రీ జ్యోతుల చంటిబాబు మాట్లాడుతూ గోకవరంలో పేద ప్రజలకు వెంటనే ఇళ్ల స్థలాలు ఇవ్వాలని తంటికొండ వెళ్లే దారిలో ఇళ్ల స్థలాలకి ఇచ్చిన 8 మంది రైతులకు ఇంతవరకు డబ్బులు ఇవ్వలేదు వెంటనే డబ్బులు ఇవ్వాలని జిల్లా పరిషత్ హై స్కూల్ దగ్గర ఉన్న కుమ్మరి పేటలో నివసిస్తున్న వారందరికీ పట్టాలు ఇవ్వాలని పట్టాలి ఇచ్చి హౌసింగ్ కాలనీలు ఇప్పించాలని 288/1,290/1 సర్వే నంబర్లు ఉన్న ఆఫీసులు స్కూల్స్ కమ్యూనిటీ హాల్స్ కి పేద ప్రజల నివాస గృహాలకి సభ డివిజన్ చేసి కన్వర్షన్ చేసి సంపూర్ణ హక్కు కల్పించాలని నూతనంగా దేవి చౌక్ సెంటర్ నుండి ఏర్పాటు చేస్తున్నటువంటి బ్రిడ్జిని శంకుస్థాపన చేయాలని వైయస్సార్ జలకల పునరుద్ధరించాలని ఇంకా అనేక సమస్యల్ని అధికారుల దృష్టికి ఎమ్మెల్యే శ్రీ జ్యోతుల చంటిబాబు తీసుకువెళ్లారు వెంటనే కలెక్టర్ స్పందించారు ఈ కార్యక్రమంలో రాష్ట్రమంత్రి చెల్లిభోయిన వేణుగోపాలకృష్ణ వరసాల ప్రసాద్ జనపరెడ్డి బాబు సుంకర వీరబాబు పాటిరాంబాబు ,బీజ్జి రాజు మందపాటి సతీష్ మచ్చ మురళి, రూపం రాజీవి తదితరులు పాల్గొన్నారు

## విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వం: యుటిఎఫ్




గోనెగండ్ల ప్రజాపాలన ప్రతినిధి :గోనెగండ్ల:విద్యా వ్యవస్థను మార్పు చేసి విప్లవాత్మక మార్పులు తెస్తామని పైకి గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వ విధానాలు ప్రాథమిక విద్యా వ్యవస్థను నాశనం చేస్తుందని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు:జె.యల్లప్ప పేర్కొన్నారు..శనివారం స్థానిక మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లక్ష్మీపేట నందు యుటిఎఫ్ మండల అధ్యక్షులు రామన్ గారి ఆధ్వర్యంలో విద్యారంగ సవాళ్లు దాని పర్యావసనాలు అనే అంశంపై విద్యా సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది...ఈ సదస్సులో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి:యస్.నరసింహులు మాట్లాడుతూ ప్రభుత్వం నూతన విద్యా విధానం అమలు చేసి విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తెస్తామని చెప్పిన ప్రభుత్వం మొత్తం విద్యావ్యవస్థనే నిర్వీర్యం చేస్తూ బడుగు బలహీన వర్గాలకు చెందిన పిల్లలను విద్యకు దూరం చేస్తుందని వాపోయారు..117జీవోను అమలు చేసి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలను ఉన్నత పాఠశాలలలో విలీనం చేసి ప్రాథమిక పాఠశాలలు మూతపడేలా చేసి విద్యను ప్రవేటికరణం,కాషాయికరణం చేస్తూ విద్యను అంగట్లో దొరికే వస్తువులా చేసి మీరు ప్రభుత్వం అమ్మఒడి పేరుతో డబ్బులు తల్లుల ఖాతాలో జమ చేస్తున్నాము కనుక వచ్చే డబ్బులతో మీ పిల్లలను ప్రవేట్ పాఠశాలలలో చదువుకోనేలా చేసి ప్రభుత్వ పాఠశాలలు మూతపడేలా చేయడవే లక్ష్యంగా ప్రభుత్వ విధానాలు ఉన్నాయని విమర్శించారు...కావున ఇటువంటి సందర్భంలో అందరూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి, విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.. తదనంతరం మండలంలో గత పది సంవత్సరాలనుండి పని చేస్తూ బదిలీ,ప్రమోషన్ పొంది వేరే మండలానికి బదిలీ అయిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు సుమారు ఇరవై మందికి యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానం చేశారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా మండల విద్యాశాఖ అధికారులు రామాంజనేయులు,నీలకంఠ గార్లు హాజరై ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ అందరూ క్రమశిక్షణతో పనిచేసి విద్యాభివృద్ధికి కృషి చేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు చంద్రపాల్, బాబు, అక్బర్,ఖాజన్న,నాగేశ్వరావు,రాముడు,నాయక్,పద్మ, నిర్మల,శ్యామల, జెరినా మొదలగు వారు పాల్గొన్నారు.

### ఎంపీపీ కుమార్తె సావిత్రి జన్మదినం పురస్కరించుకుని అనాథులైన చిన్నారులకు వస్త్రాలు బహుకరణ



గోకవరం ఆగస్టు 19 ప్రజా పాలన: ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు కుమార్తె జన్మదినాన్ని పురస్కరించుకుని తల్లిదండ్రులు లేని చిన్నారులకు నూతన వస్త్రాలను అందించారు. ఇటీవల విర్లంక పల్లి గురుపుల పాఠశాల సందర్శనకు వెళ్లిన సమయంలో తల్లి, తండ్రి లేని ఏడుగురు చిన్నారులు అక్కడ ఉన్నట్లు గుర్తించారు. వారితో కొంతసేపు మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. శనివారం ఎంపీపీ శ్రీవల్లి వీరబాబు కుమార్తె సావిత్రి పుట్టినరోజు సందర్భంగా పాఠశాలకు వెళ్లి ఆ చిన్నారులకు ఇష్టమైన నూతన వస్త్రాలను అందించారు. అనంతరం వారి సమక్షంలోనే కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. వారికి ఏ అవసరం వచ్చినా తాము ఉన్నామని మర్చిపోవద్దు అని ధైర్యం చెప్పారు. బాగా చదువుకుని ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఎంపీపీ సూచించారు. పాఠశాలను సందర్శించగా వంట షెడ్డు వద్ద వండిన ఆహార పదార్థాలను పెద్ద పాత్రలో డైనింగ్ హాల్ వద్దకు తరలించేందుకు ఇబ్బందులు పడుతున్నామని తరలించేందుకు వీలుగా ఇనుప ట్రాలీని అందించవలసిందిగా వంటశాల నిర్వహకులు వారి దృష్టి తీసుకు వచ్చారు. దీనిపై ఎంపీపీ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సుంకర వెంకటరమణ, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ మంజుల వేణి రాణి, ఇతర ఉపాధ్యాయ అధ్యాపక సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# వై.ఎన్ జూబ్లీ కళాశాల విద్యార్థుల భారీ విరాళం



నరసాపురం, ఆగస్టు 19 (ప్రజాపాలన ప్రతినిధి) :రోడ్డు ప్రమాదంలో అన్నను కోల్పోయి రెండు కాళ్లకు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న స్థానిక వైఎన్ డైమండ్ జూబ్లీ కళాశాల విద్యార్థిని దేవరపు హేమజ్యోతికి తోటి విద్యార్థిని విద్యార్థులు 10 లక్షల విరాళాన్ని సహాయంగా అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. నరసాపురం మండలం యర్రంశెట్టివారి మెరకకు దేవరపు సత్యనారాయణ కుమారుడు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా స్థానిక వై.ఎన్ డైమెండ్ జూబిలీ జూనియర్ కళాశాలలో జూనియర్ ఇంటర్మీడియట్ బై.పి.సి చదువుతున్న కుమార్తె హేమ జ్యోతి రెండు కాళ్ళకు తీవ్ర గాయాలయ్యి భీమవరంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆమె రెండు కాళ్ళకు శస్త్రచికిత్స నిమిత్తం 10 లక్షల రూపాయలు ఖర్చవుతుందని డాక్టర్లు తెలిపారు. హేమజ్యోతి కుటుంబ ఆర్థిక పరిస్థితి తెలుసుకున్న తోటి విద్యార్థినీ విద్యార్థులు ఆమెకు మేమున్నామంటూ అండగా నిలిచి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అందే రామకృష్ణ, తోటి విద్యార్థి భార్గవ్ ల సహకారంతో విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రుల నుండి, కళాశాల యాజమాన్యం, సిబ్బంది నుండి 10 లక్షల 6వేల రూపాయలను విరాళంగా సేకరించి శనివారం కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సత్యనారాయణ రావు చేతుల మీదుగా హేమజ్యోతి తండ్రి దేవరపు సత్య నారాయణకు అందజేసి తమ మానవత్వాన్ని ఘనంగా చాటుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ చినమిల్లి సత్యనారాయణ రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సేవా భావంతో ఉండాలని జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు అందరికీ ఆదర్శంగా నిలిచారని అన్నారు. హేమజ్యోతి త్వరగా కోరుకోవాలని ఆకాంక్షించారు. ఆమె కోలుకొని వచ్చాక కళాశాల నుంచి ఆమెకు తమవంతు సహకారం అందిస్తామని అన్నారు. కళాశాల వైస్ ప్రెసిడెంట్ పొన్నపల్లి శ్రీరామారావు, కోశాధికారి పోలిశెట్టి శ్రీరఘురామారావు లు మాట్లాడుతూ కళాశాల విద్యార్థుల మానవత్వ విలువలను కొనియాడారు. రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే స్పందించి భారీ మొత్తంలో ఆర్థిక సహాయం సేకరించి అందించినందుకు విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల గవర్నింగ్ బాడీ మెంబెర్లు కోటిపల్లి వీర వెంకటేశ్వరరావు, ఆర్.వి. సుబ్బారావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్. సిహెచ్. కనకారావు, డీన్ డాక్టర్. గంధం శ్రీరామకృష్ణ, డాక్టర్. ఎల్. రాజేంద్ర ప్రసాద్, సూపరింటెండెంట్ తోట ఏడుకొండలు, జూనియర్ కళాశాల అధ్యాపకులు చాగంటి ఎల్.ఎన్. అమ్మిరాజు, కె.డి.వి.కె.ప్రసాద్, సిహెచ్.డి.బి. మురళీకృష్ణ, బుంగ ప్రవీణ్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

### సుందరమ్మ సత్రం భూములు 37 ఎకరాల వేలం పాటలు తక్షణమే నిర్వహించాలని డిమాండ్‌తో చలో కలెక్టరేట్ 21వ తేదీన ముట్టడిస్తాం: రాష్ట్ర కార్యదర్శి కర్నాకుల




గోకవరం ఆగస్టు 19 ప్రజా పాలన ప్రతినిధి: 37 ఎకరాల సుందరమ్మ సత్రం భూములు వేలంపాటలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ. 21వ తేదీన చలో కలెక్టరేట్ ముట్టడిస్తాం కర్నాకుల తెలిపారు. గోకవరం మండలం, రంప ఎర్రం పాలెం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ ఎండోమెంట్ అధికారులు, మరియు తాసిల్దార్, పోలీసులు, ప్రజా ప్రతినిధుల సమక్షంలో జరిగిన వేలం పాటలో 21 ఎకరాల భూమిని పాడుకున్నవారు డబ్బులు కట్టకుండా రాజకీయ ఒత్తిడితో పైరవీలు చేసుకుని ఆ భూములను విడిచిపెడతలేదు అన్నారు. రూల్ ప్రకారంగా పాట పాడుకున్న రోజునే ఒక సంవత్సరం డబ్బులు ముందుగా చెల్లించవలసి ఉండగా కొంతమంది 21 ఎకరాల భూమికి శిస్తు చెల్లించకుండా వెళ్లిపోయారని, ఆ భూములకు తిరిగి వేలంపాటలు నిర్వహించడంలో ఎండోమెంట్ అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. అధికార పార్టీ నాయకులు ద్వారా పైరవీలు చేయించి ఆ భూములను వేలంపాటలు నిర్వహించకుండా ఆపుతున్నారని అన్నారు. తక్షణమే ఇదివరకు వేలంపాటల్లో పెట్టని 16 ఎకరాలు మరియు వేలంపాటలో డబ్బులు కట్టని భూమి 21 ఎకరం మొత్తం 37 ఎకరాలకు తక్షణమే వేలంపాటలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పై సమస్యలపై సోమవారం 21 తేదీన చలో కలెక్టరేట్ నిర్వహిస్తున్నట్లు వీరాంజనేయులు తెలిపారు. రైతు కూలీలు పాల్గొని చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుడిసె చెల్లారావు,గోలి ముసలయ్య కడవల అప్పారావు,వడ్లపాటి వెంకటలక్ష్మి, డివిజన్ కార్యదర్శి సురేష్, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు

### రికార్డు మెజారిటీ సాధించిన వేము రాజు



నూజివీడు, ఆగస్టు 20, ప్రజాపాలన ప్రతినిధి: ఆగిరిపల్లి మండలం అడవినెక్కలం గ్రామంలో శనివారం నిర్వహించిన సర్పంచ్ ఉప ఎన్నికలో వైసిపి బలపరిచిన అభ్యర్థి వేమురాజు రికార్డు స్థాయి మెజారిటీని సాధించి గెలుపొందారు. వేము రాజుకు 719 ఓట్లు రాగా, సమీప ప్రత్యర్థి టిడిపి బలపరిచిన పులపాక చిన్నబ్బాయి కి 396 ఓట్లు, ఇండిపెండెంట్ అభ్యర్థి పిల్లి శేషయ్యకు 148 ఓట్లు, నోటా కు 5, చెల్లని ఓట్లు 13 లభించాయి. వేము రాజు తండ్రి అబ్రహం సర్పంచిగా 240 ఓట్లు మెజారిటీ సాధించి పరిపాలన సాగిస్తుండగా, అనారోగ్యంతో మృతి చెందారు. అనంతరం అనివార్యంగా ఉపఎన్నిక నిర్వహించగా తండ్రిని మించిన తనయునిగా వేము రాజు భారీ మెజారిటీని సొంతం చేసుకుని గ్రామ సర్పంచిగా ఎన్నికయ్యారు. గెలుపొందిన వేము రాజు గ్రామంలో ఇంటింటికి పర్యటిస్తూ అందరి ఆశీర్వచన బలంతో తాను గెలుపొందినట్లు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. పెద్దల నుండి ఆశీర్వచనాలు పొందుతున్నారు. ప్రతి ఒక్కరి ఆదరాభిమానాలు పొంది, గ్రామ అభివృద్ధికి అవిశ్రాంతంగా కృషి చేస్తానని ఈ సందర్భంగా రాజు ప్రజలకు హామీ ఇచ్చారు. యువ నాయకుడు మొక్కపాటి కిరణ్ కుమార్, గ్రామ ప్రముఖులు కృష్ణమూర్తి లు నూతన సర్పంచిగా ఎన్నికైన వేము రాజును ఆశీర్వదించారు.

### సర్పంచ్ అడబాల రామాంజనేయులు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీ పల్లంరాజు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ




జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి.: కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం గండేపల్లి మండలం ఉప్పలపాడు గ్రామంలో ఇటీవల కాలంలో అనారోగ్యంతో అకాల మృతి పొందిన మాజీ మార్కెటింగ్ చైర్మన్ శ్రీ అడబాల కుందరాజు కుటుంబ సభ్యులను కుమారుడు సర్పంచ్ అడబాల రామాంజనేయులు పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన కాంగ్రెస్ మాజీ పిసిసి, మాజీ మానవ వనరుల శాఖ మాత్యులు మాజీ ఎంపీ, మల్లంపూడి మంగపతి పల్లం రాజు, జగ్గంపేట ఇంచార్జ్ మారుతి శివ గణేష్, తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ, పోతుల మోహన్రావు, అడబాల భాస్కరరావు, కోర్పు సాయితేజ్, తెలుగుదేశం కార్యకర్తలు నాయకులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు, ఈ యొక్క కార్యక్రమంలో మాజీ డీసీఎంఎస్ చైర్మన్ రామకుర్తి శ్రీరామచంద్రమూర్తి, రామకుర్తి జగాలు, గ్రామస్తులు కుందరాజు గారి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# తక్షణ చికిత్సయే ప్రథమ చికత్స: డా.తోట వీరేంద్రనాథ్

మచిలీపట్నం : ఆగస్ట్ 19, ప్రజాపాలన :ఏదైన ప్రమాదం, అనుకోకుండా అనారోగ్యమునకు గురైన వ్యక్తికి అంబులెన్స్ చేరుకునే లోపు తక్షణ చికిత్సయే ప్రథమ చికత్స అని డాక్టర్ తోట వీరేంద్రనాథ్ అన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, కృష్ణాజిల్లా శాఖ అధ్వర్యంలో రిజిస్టర్డ్ మెడికల్ ప్రాక్టిషనర్స్ (ఆర్ఎంపి) 30 మందికి స్థానిక రెడ్ క్రాస్ బిల్డింగులో మూడు రోజుల పాటు సీనియర్ ప్రొఫెషనల్ ఫస్ట్ ఎయిడ్ (ఎస్పిఎఫ్ఏ) శిక్షణ తరగతులు నిర్వహించారు. రిసోర్స్ పర్సన్ వంగర శేషగిరి రావు, కోఆర్డినేటర్ సాయి అరుణ్ ప్రథమ చికిత్స ఆవిర్భావం, చికిత్సకునికి ఉండవలసిన లక్షణాలు, పాటించవలసిన సూత్రాలు, ప్రధాన ఆశయాలు, మనిషి శరీర నిర్మాణం, నరాల వ్యవస్థ, గుండె పనితీరు, ఊపిరి ఆగిపోయే సందర్భాలలో స్పందించాల్సిన తీరుపై శిక్షణ ఇచ్చారు. శిక్షణా తరగతులు జరుగు తీరును ఐఆర్ సిఎస్ చైర్మన్ టి ఎస్ ఎస్ బాలాజీ, ట్రెజరర్ కొండపల్లి బాలాజీ, కార్యదర్శి బి శంకర్ నాథ్ పరిశీలించారు. డాక్టర్ వీరేంద్రనాథ్ మాట్లాడుతూ ఇన్సిడెంట్ మేనేజ్మెంట్ - ఇనీషియల్ అసెస్మెంట్ ముఖ్యంగా గుర్తుండాలన్నారు. అగ్ని, రోడ్డు ప్రమాదాలు, నీటిలో మునగటం, కరెంట్ షాక్ వంటి సందర్భాల్లో డేంజర్, రెస్పాన్స్,



ఎయిర్ వే, బ్రీతింగ్, కాల్ ఫర్ ఎమర్జెన్సీ (డిఆర్ఏబిసి)తో పాటు బాధితునికి నాడి ఉండి శ్వాస లేని పక్షంలో కార్డియో పల్మనరి రిసస్సిటేషన్ (సిపీఆర్) చేయాలని చెప్పారు. రిసోర్స్ పర్సన్ వంగర శేషగిరి రావు మాట్లాడుతూ ప్రథమ చికిత్సకుడికి హెచ్ఐవి, ఎయిడ్స్, క్షయ, స్వైన్ ఫ్లూ వంటి రోగాలపై అవగాహన ఉండాలని తెలిపారు. ప్రమాదాలలో గాయాలకు కట్టులు, కట్టులలోని రఖాలు, బాధితుని తరలించే విధానం, ఎముకలు విరుగుటం, ఎముకల లక్షణాలు, ప్రథమ చికిత్సపై అవగాహన కల్పించారు.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
ఆదివారం 20, ఆగష్టు 2023

# అంధ విశ్వాసాలు లేని సమాజం కోసం పరితపించిన దభోల్కర్

సమాజ పురోగాభివృద్ధి కి ప్రతిబంధకాలు అవిద్య అజ్ఞానం అంధ విశ్వాసాలు. నరేంద్ర అచ్యుత్ దభోల్కర్ హేతువాది, మహారాష్ట్రకు చెందిన రచయిత. అంధవిశ్వాసాలకు వ్యతిరేకంగా గళం విప్పి వాటి నిర్మూలనకు "మహారాష్ట్ర అంధశ్రద్ధ నిర్మూలన సమితి " స్థాపించాడు. అంధవిశ్వాసాలకు వ్యతిరేకంగా అవిశ్రాంతంగా పోరాడాడు. దభోల్కర్ 1945 నవంబరు 1 లో అచ్యుత్, తారాబాయి దంపతులకు జన్మించాడు. వీరికి 10 మంది సంతానం. కనిష్ఠ కుమారుడు నరేంద్ర దభోల్కర్. సతారా, సాంగ్లీలలో విద్యాభ్యాసం జరిగింది. వైద్యపట్టా 'మీరజ్' మెడికల్ కాలేజినుండి పొందాడు. ఇతను షైలాను వివాహమాడాడు, వీరికి ఇద్దరు సంతానం, కొడుకు హమీద్, కుమార్తె ముక్తా దభోల్కర్. తన కుమారునికి ప్రముఖ సంఘసంస్కర్త హమీద్ దల్వాయ్ పేరును పెట్టాడు. శివాజీ విశ్వవిద్యాలయంలో కబడ్డీ కేప్టన్ గా ఉన్నాడు. ఇతడు భారత్ తరపున బంగ్లాదేశ్ లో కబడ్డీ టోర్నమెంటులో పాల్గొన్నాడు. ఇతడికి మహారాష్ట్ర ప్రభుత్వంచే " శివ ఛత్రపతి యువ పురస్కారం " లభించింది. వైద్యుడిగా 12 సం.లు పనిచేసిన తరువాత దభోల్కర్ సామాజిక రంగంలో 1980 లో ఉద్యమించాడు. బాబా అధవ ఉద్యమమైన వన్ విలేజ్ – వన్ వెల్ లాంటి సామాజిక న్యాయ ఉద్యమాలలో పాల్గొన్నాడు. ఆ తరువాత దభోల్కర్ అంధవిశ్వాసాలను రూపుమాపాలనే దృష్టితో అఖిలభారతీయ అంధశ్రద్ధా నిర్మూలన సమితిలో చేరాడు. మూఢనమ్మకం అనేది అంధ విశ్వాసం. మూఢనమ్మకాలను పెంచే వారు అన్ని మతాలలో అనుసరిస్తున్నారు. ప్రముఖ హేతువాది నరేంద్ర దబోల్కర్ ఏర్పాటు చేసిన అంధ శ్రద్ధ నిర్ములన్ సమితి తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ అభ్యుదయ సంస్థ సమాజంలో దోపిడీ బువాబాజీని కలిగి ఉండడం, మత గురువును కలిగి ఉండటం ఒకరి జీవితాన్ని అతనికి అంకితం చేయడం మూఢనమ్మకాలను పెంచే మతపరమైన ఆచారాలను ఎక్కడ జరిగినా ఎప్పుడు జరిగినా వ్యతిరేకించారు. ఈ దోపిడీ వ్యాపారాన్ని ఎదుర్కోవడానికి ఆంధ్ శ్రద్ధ నిర్ములన్ సమితి వివిధ పద్ధతుల ద్వారా నిర్మూలిస్తుంది. ఇది చాలా మంది ముస్లిం బాబాలు బువ్వలకు వ్యతిరేకంగా పోరాడింది. తమ ప్రార్థనల వల్ల అంధులకు మళ్లీ చూపు వస్తుందని, మూగవారు మాట్లాడటం ప్రారంభిస్తారని, కుంటివారు నడుస్తారని వాదించే క్రైస్తవ మతగురువులపై కూడా ఈ సంస్థ పోరాడింది. జైనుల అర్థంలేని ఆచారాలను కూడా సంస్థ వ్యతిరేకించిందిబీ మరియు ఫల్తాన్ తాలూకాలో, తమను తాము బౌద్ధులుగా పిలుచుకునే వారు ఆచరించే ఒక గ్రామ దేవాలయం గోడకు తలలు కొట్టే ఆచారం ఇలా అన్ని మతాలలో ఉన్న చండాలన్నీ వ్యతిరేకించారు. 1989 లో 'మహారాష్ట్ర అంధశ్రద్ధా నిర్మూలన సమితి ' ని స్థాపించి అంధవిశ్వాసాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు నడిపాడు. మాంత్రిక తాంత్రికుల క్షుద్రవిద్యలకు వ్యతిరేకంగా పనిచేశాడు. దేశంలో 'గాడ్ మెన్ ' లుగా ప్రసిద్ధి చెందిన సాధువులనూ వారి లీలలను, మాంత్రిక శక్తులనూ ఖండించాడు, విమర్శించాడు, వారి శిష్యులనూ భక్తగణాలనూ విమర్శించాడు. సతారా లోని "పరివర్తన్" సంస్థకు స్థాపక సభ్యుడు. ప్రముఖ భారతీయ హేతువాద సంస్థ యైన సనల్ ఎదమరుకు తో సమీప సంబంధాలను కలిగి ఉన్నాడు. సానే గురూజీ స్థాపించిన మరాఠీ వారపత్రికైన "సాధన"కు దభోల్కర్ ఎడిటర్. భారతీయ హేతువాద సంఘానికి ఉపాధ్యక్షుడిగానూ సేవలందించాడు. 1990–2010 మధ్యకాలంలో దభోల్కర్ దళితుల సమానత్వంకోసం, అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడాడు, మరాఠ్వాడా విశ్వవిద్యాలయానికి 'బాబాసాహెబ్ అంబేద్కర్ ' పేరును పెట్టడం కోసం పోరాడాడు. మూఢ నమ్మకాలు వివిధ దేశాల సంస్కృతులలో ప్రబలంగా విస్తరించిన నమ్మకాలు. ప్రాచీన కాలం నుండి కొన్ని నమ్మకాలు మంచిని పెంచితే, మరికొన్ని శాస్త్రీయంగా నిరూపణ కానివి ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఈ రెండవ తరగతికి చెందిన నమ్మకాల్ని "మూఢ నమ్మకాలు" అంటారు. ఈ మూఢ నమ్మకాలు ఎక్కువగా చదువుకోనివారిలో, గ్రామాలలోను, ఆదివాసీ గిరిజన సమూహాలలో కనిపిస్తాయి. మనిషిని మనిషి లాగా ఉండనివ్వదు,మనిషిని మూర?ం గా మారుస్తుంది ఈ మూఢ నమ్మకం.ఇలాంటి అంధవిశ్వాసాలూ వాటి నిర్మూలన గురించి పుస్తకాలు వ్రాసాడు. దాదాపు 3000 పైగా సభలను ఉద్దేశించి ప్రసంగించాడు. హోళీ సందర్భంగా ఆసారాం బాపూ ను విమర్శించాడు, మహారాష్ట్రలో తీవ్ర కరవు అలుముకుని ఉంటే హోళీ పండుగ సందర్భాన అతని శిష్యగణానికి నీటిని వృధా చేస్తున్నందున తీవ్రంగా వ్యతిరేకించాడు. 2010 దభోల్కర్ అనేక పర్యాయాలు మహారాష్ట్రలో "అంధవిశ్వాసాల వ్యతిరేక బిల్లు" తేవడానికి ప్రయాసపడ్డాడు, కాని విజయం పొందలేక పోయాడు. ఇతని ఆధ్వర్యంలో "జాదూ టోనా వ్యతిరేక బిల్లు" ముసాయిదా తయారైంది. ఈ బిల్లును హిందూ తీవ్రవాద సంస్థలు, హిందూ ఛాందసవాదులూ, అభ్యుదయ వ్యతిరేక వాదులూ తీవ్రంగా వ్యతిరేకించాయి, అలాగే వర్కారీ తెగ కూడా వ్యతిరేకించింది. రాజకీయ పార్టీలైన భారతీయ జనతా పార్టీ, శివసేన మొదలగు పార్టీలూ వ్యతిరేకించాయి. ఈ బిల్లు వలన భారతీయ సంస్కృతి, విశ్వాసాలు, ఆచారాలు దెబ్బతింటాయని వాదించాయి. విమర్శకులైతే ఇతడిని "మత వ్యతిరేకి"గా అభివర్ణించారు. ఫ్రాన్స్ ప్రెస్ ఏజెన్సీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో దభోల్కర్ ఇలా అన్నాడు "ఈ బిల్లులో ఒక్క పదమైనా దేవుడు లేదా మతం అనేవాటికి వ్యతిరేకంగానూ లేదా గురించినూ లేదు. ఇలాంటిదేమీ లేదు. భారత రాజ్యాంగం మతపరమైన హక్కును స్వాతంత్ర్యాన్ని ఇచ్చింది, ఎవరైనా ఏ మతమైనా అవలంబించవచ్చును, కానీ ఈ బిల్లు, అంధవిశ్వాసాలకూ, ద్రోహపూరిత ఆచారాలగూర్చి మాత్రమే. మరణానికి కొద్ది వారాలకు ముందు దభోల్కర్ ఈ బిల్లు గురించి చర్చే జరగలేదు, ఎన్నిసార్లు శాసనసభలో ప్రవేశపెట్టబడిననూ చర్చలకు నోచుకోలేదని విమర్శించాడు. మహారాష్ట్రలో అభ్యుదయ భావాలకు ముఖ్యమంత్రి చవాన్ తీవ్ర అడ్డంకిగా తయారయ్యాడనీ విమర్శించాడు. దభోల్కర్ హత్య జరిగిన తర్వాత రోజు, మహారాష్ట్ర కేబినెట్ ఈ "జాదూ టోనా వ్యతిరేక–బిల్లు"ను ఆర్డినెన్స్ ద్వారా పాస్ చేసింది. అయిననూ ఇపుడు ఈ బిల్లు శాసనంగా మారుటకు పార్లమెంటు ఆమోదించాల్సి వుంటుంది. దభోల్కర్ అనేక హత్యాబెదిరింపులకు ఎదుర్కొన్నాడు. 1983 నుండి అనేక అవమానాలనూ భరించాడు. పోలీసుల భద్రతను వద్దన్నాడు. 2013 ఆగస్టు 20 న హత్య గావింపబడ్డాడు. ఉదయాన కాలినడక బయల్దేరాడు, ఓంకారేశ్వర్ మందిరం వద్ద గుర్తు తెలియని దుండగులు ద్విచక్రవాహనంలో వచ్చి తుపాకీతో కాల్చి చంపారు. రెండు బుల్లెట్లు అతని తల, చాతీలోనూ దూసుకుపోయాయి. పుణె లోని ససూన్ వైద్యశాలలో మరణించాడు. దభోల్కర్ హత్యను అనేక రాజకీయ పార్టీల నేతలు, సామాజిక వేత్తలు, సంఘ సేవకులు ఖండించారు. అనేక రాజకీయ పార్టీలు ఆగస్టు 21 న పుణెలో బంద్ ను ప్రకటించాయి. పుణె నగరంలోని అనేక సంస్థలు దభోల్కర్ హత్యకు నిరసనగా బందును పాటించి తమ సంస్థలను మూసి ఉంచాయి. నరేంద్ర దభోల్కర్ జీవితాంతం అంధ విశ్వాసాలకు వ్యతిరేకంగా అలుపెరుగని పోరాటం చేసిన ధీరోదాత్తుడు.

# ఉపాధి నైపుణ్యం నిల్ - ఓట్లు తెచ్చే విద్వేషం ఫుల్


ఈ మధ్య రెండు అంశాలపై వార్తలు వచ్చాయి. ఒకటి దేశంలో నిపుణులైన కార్మికుల లేమి గురించి ఒక నివేదిక వెలువడింది. నైపుణ్య శిక్షణ పేరుతో చేసిన హడావుడి ఎలా విఫలమైందో అంతకు ముందే విశ్లేషణలు వచ్చాయి. విద్వేష ప్రసంగాల మీద నమోదైన కేసుల గురించి ఒక కమిటీని ఆగస్టు 18 లోగా ఏర్పాటు చేయాలని సుప్రీం కోర్టు కేంద్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. విద్వేష ప్రచారాన్ని ఎదుర్కొనేందుకు ఏర్పాటు చేసిన యంత్రాంగం కొన్ని చోట్ల పని చేయటం లేదని కేంద్ర ప్రభుత్వం కోర్టుకు విన్నవించింది. రెండింటిలోనూ కేంద్ర వైఫల్యం స్పష్టమైంది. నిజానికి సుప్రీం కోర్టు ఆదేశం మోడీ సర్కార్‌ను పరోక్షంగా అభిశంసించటం తప్ప వేరు కాదు. నైపుణ్య మెరుగుదల కోసం ఎన్నో పథకాలు, ఏకంగా మంత్రినే ఏర్పాటు చేసిన ఘనత తమదని కేంద్ర ప్రభుత్వం చెబుతున్నది. ఇతర పథకాలు, ప్రకటనల మాదిరే ఇది కూడా ఎలాంటి ఫలితాలను ఇవ్వలేదు. 2023 ఆగస్టు రెండవ వారంలో స్కిల్ ఫైనాన్సింగ్ రిపోర్టు 2023 కొన్ని అంశాలను వెల్లడించింది. దేశంలోని 78 శాతం మంది యువతరానికి అభ్యాససిద్ధమైన నైపుణ్యాలు లేవు. జనాభాలో 15–24 సంవత్సరాల యువత 25.4 కోట్ల మంది ఉన్నారు. ఉపాధికి అవసరమైన ఉన్నత నైపుణ్యాలు కలిగిన వారు కేవలం 46.2 శాతం మందే ఉన్నారు. మొత్తం మీద నైపుణ్యాల ర్యాంకులో మన దేశం ప్రపంచంలో 60వ స్థానంలో ఉంది. 2015 వరకు మన దేశంలోని కార్మికుల్లో 4.7 శాతమే నైపుణ్య శిక్షణ పొందగా దక్షిణ కొరియాలో 90, జపాన్‌లో 80, బ్రిటన్‌లో 68, అమెరికాలో 52 శాతం ఉన్నారు. మన దేశంలో శిక్షణ పెద్ద ఎత్తున అవసరం గనుక నిధుల కేటాయింపు పెద్ద ఎత్తున పెంచాల్సి ఉంటుందని కూడా సదరు నివేదిక సలహా ఇచ్చింది.రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తన తొలి పార్లమెంటు ప్రసంగంలో ఏడు సార్లు యువత అనే పదాన్ని ఉచ్ఛరించారు తప్ప ఒక్కసారి కూడా నైపుణ్యం గురించి చెప్పలేదు (అది మోడీ సర్కార్ రాసి ఇచ్చిన ప్రసంగమే). 2023 బడ్జెట్‌లో ప్రకటించిన నైపుణ్య శిక్షణ పథకాలు వాస్తవ రూపం ధరించాలంటే సంవత్సరాలు పడుతుంది. లోక్‌సభలో 2022 మార్చి 14న ఒక ప్రశ్నకు ఇచ్చిన సమాధానం ప్రకారం పిఎంకెవివై 1.0 కింద 18.04 లక్షల మంది నమోదై శిక్షణ పొందగా వారిలో 13.32 లక్షల మందికి నైపుణ్య సర్టిఫికెట్లు ఇచ్చారు. వారిలో కేవలం 2.53 లక్షల మందికే లేదా 19 శాతం మందికి మాత్రమే ఉపాధి దొరికింది. పిఎంకెవివై 3.0 ప్రకారం స్థానిక అవసరాలకు అనుగుణ్యంగా నైపుణ్యం ఇవ్వాలని నిర్ణయించారు, తమిళనాడు వంటి పారిశ్రామిక రాష్ట్రంలో కూడా మొత్తంగా అది విఫలమైంది. పిఎంకెవివై 3.0లో 4.98 లక్షల మంది నమోదు చేసుకోగా 4.45 లక్షల మందికి శిక్షణ ఇచ్చారు. వారిలో 1.72 లక్షల మంది సర్టిఫికెట్లను పొందారు. వారిలో కేవలం 15,450 మందికి మాత్రమే ఉపాధి దొరికింది. పిఎంకెవివై 1.0లో 12,218 నైపుణ్య శిక్షణ కేంద్రాలుండగా, 2.0 నాటికి 9,030 కేంద్రాలు, 3.0లో కేవలం 683 మాత్రమే ఉన్నాయి. ఇదీ ఆ విశ్లేషణ సారం. యువ భారతం అని, తగినంత మంది పని చేసే వారున్నారని గొప్పలు చెప్పుకుంటే చాలదు. ఏటా కోటి మంది కొత్తగా పని కోసం వస్తున్నారు. ఏటికేడు కొత్త సాంకేతికతలు ముందుకు వస్తున్నాయి. దానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు శిక్షణ ఇస్తే తప్ప ప్రయోజనం ఉండదు. ప్రయివేటు రంగం ఆ బాధ్యత తీసుకొనేందుకు ముందుకు వచ్చిన దాఖలాలు లేవు. గతేడాది జూన్‌లో భారత్ కోసం కృత్రిమ మేథ అనే ప్రచారాన్ని కేంద్ర ప్రభుత్వం చేపట్టింది.




పాతిక లక్షల మందికి శిక్షణ ఇవ్వాలని చెప్పారు. వాస్తవాలు అందుకు భిన్నంగా ఉన్నాయి. ఏ దేశానికైనా నిపుణులైన కార్మికులు అవసరం. అది వారి జీవన పరిస్థితులను మెరుగుపరుస్తుంది. అమెరికా మీడియా యుఎస్ న్యూస్ 2022 సెప్టెంబరులో 85 దేశాల పరిస్థితుల మీద సర్వే చేసి జాబితాను ప్రకటించింది. కార్మిక నైపుణ్యంలో జపాన్, దక్షిణ కొరియా తరువాత చైనా మూడవ స్థానంలో ఉంది. మన దేశం ఇరవై ఒకటవ స్థానంలో ఉంది. మొత్తం మీద అన్ని రకాల నైపుణ్యాల్లో చైనా 17వ దేశం కాగా మనం 31వ స్థానంలో ఉన్నాం. ఏ దేశమైనా నైపణ్యం పెంచటమే కాదు, పరిశోధన–అభివృద్ధికి భారీ మొత్తాలను ఖర్చు చేయాల్సి ఉంది. మన దేశంలో ఆ రెండూ లేవు. మరి మనం ఎక్కడున్నాం, ఏం చేస్తున్నాం అన్నది ప్రశ్న. చేసేందుకు ఉపాధి లేక, ఉపాధికి అవసరమైన నైపుణ్యం లేక నామమాత్రపు వేతనాలతో పని చేసే యువతను తప్పు దారి పట్టించటానికి అనువైన పరిస్థితులు రోజు రోజుకూ పెరుగుతున్నాయి. దానికి అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం వైపు చూడకుండా ఆవు పేడ, మూత్రంలో ఉన్న బంగారాన్ని వెలికి తీస్తే ధనిక దేశంగా మారతాం అనే ఆలోచనలో ఇంకా ఉన్నామంటే అతిశయోక్తి కాదు. స్వతంత్ర భారత చరిత్రలో తొలిసారిగా... దేశంలో ఉన్న విద్వేష పూరిత వాతావరణం, ఉదంతాల గురించి సర్వోన్నత న్యాయ స్థానం సుప్రీం కోర్టు ఇటీవలి కాలంలో పదే పదే ఆందోళన వెల్లడిస్తున్నది. జాతి, మతం, పుట్టిన ప్రాంతం, నివాసం, భాష తదితర అంశాల ప్రాతిపదికన భిన్న పౌర సమూహాల మధ్య విద్వేషాన్ని రెచ్చగొట్టి సామరస్యతను దెబ్బతీసే శక్తులను అదుపు చేసేందుకు ఐపిసిలో కొన్ని సెక్షన్లు ఉన్నాయి. వాటిలో ఒకటైన 153 ఏ ప్రకారం నమోదు చేసిన కేసులు దేశంలో 2014–2020 కాలంలో 323 నుంచి 1,804కు పెరిగాయి. జాతీయ సమగ్రతను దెబ్బ తీసేందుకు పాల్పడేవారి మీద 153 బి సెక్షన్ కింద కేసులు నమోదు చేస్తారు. ఇవి 13 నుంచి 82కు పెరిగాయి. తప్పుదారి పట్టించే, విద్వేషాన్ని, శతత్వాన్ని పెంచే సమాచారాన్ని వ్యాపింప చేయటం, ప్రకటనలు చేసే వారిని శిక్షించేందుకు ఉన్న సెక్షన్ 505 కేసులు 2017లో 257 ఉంటే 2020 నాటికి 1,527కు పెరిగాయి. రాష్ట్రాల్లో బిజెపి అధికారం ఉన్న చోట ఒక సామాజిక తరగతి మీద అసలు కేసులే నమోదు చేయటం లేదన్న విమర్శలున్న సంగతి తెలిసిందే. అందుకే బాధితులు లేదా ఎవరూ ఫిర్యాదు చేయకున్నా పోలీసులు తమంతట తాముగా కేసులు నమోదు చేయాలని సుప్రీం కోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే. దేశంలో తలెత్తుతున్న ఆందోళనకర పరిస్థితికి ఈ కేసులు, సుప్రీం కోర్టు ఆదేశాలు నిదర్శనం. 2022 అక్టోబరు 21న సుప్రీం కోర్టు చరిత్రలో ఒక కొత్త అధ్యాయం తోడైంది. న్యాయమూర్తులు కెఎం జోసెఫ్, హృషికేష్ రారు బెంచ్ "ఇది 21వ శతాబ్దం, మనం దేవుడిని ఎంతకు దిగజార్చాము? మనకు శాస్త్రీయ దృష్టి ఉండాలని ఆర్టికల్ 51వ చెబుతున్నది. మతం పేరుతో జరుగుతున్నదేమిటి? ఇది విషాదం" అని చెప్పింది. మతం తటస్థంగా ఉండే దేశంలో విద్వేష వాతావరణం ఉందంటూ సుప్రీం కోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. తాము చేసిన వ్యాఖ్యలు, ఇచ్చిన ఆదేశాలు ఇస్లాంకు వ్యతిరేకంగా చేసిన ద్వేషపూరిత ప్రసంగాలకు మాత్రమే పరిమితం కాదని, ఏ మతానికి వ్యతిరేకంగా ఎవరు చేసిన వాటికైనా వర్తిస్తుందని కోర్టు స్పష్టం చేసింది. ఢిల్లీ, ఉత్తరాఖండ్, ఉత్తర ప్రదేశ్ పోలీసు అధికారులు అలాంటి ద్వేష పూరిత ప్రసంగాలు ఏ మతం వారు చేసినప్పటికీ వాటి గురించి ఎవరూ ఫిర్యాదు చేసినా, చేయకున్నా స్వంతంగా కేసులు నవోదు చేయాలని కోర్టు ఆదేశించింది. తమ ఆదేశాలు పాటించకుంటే కోర్టు ధిక్కరణగా పరిగణించాల్సి ఉంటుందని హెచ్చరించింది. ఆర్టికల్ 51(ఏ) ప్రకారం ప్రతి ఒక్కరూ మౌలిక విధుల్లో భాగంగా శాస్త్రీయ దృష్టి, మానవత్వం, పరిశీలన, సంస్కరణ దృక్పథాన్ని పాటించాలని, భారత్ ఒక లౌకిక దేశంగా రాజ్యాంగం ఆలోచించిందని, భిన్న మతాలు, కులాలకు చెందిన వారు సామరస్య పూర్వకంగా జీవించనట్లైతే సహోదరభావం ఉండదని కోర్టు పేర్కొన్నది. అత్యాచారాల కేసుల్లో శిక్షలు పడిన వారికి ఎలాంటి మినహాయింపులు ఇవ్వకూడదని చట్టం చేసింది కేంద్ర ప్రభుత్వం. తాను చేసిన చట్టాన్ని తానే ఉల్లంఘించింది. గుజరాత్‌లో బిల్కిస్ బానోపై సామూహిక అత్యాచారం చేసి కుటుంబ సభ్యులను హత్య చేసిన కేసులో శిక్షలు అనుభవిస్తున్న పదకొండు మంది పెరోల్‌పై వెలుపలికి వచ్చినపుడు సత్ప్రవర్తనతో మెలిగారని చెబుతూ జీవిత కాల శిక్ష పడిన వారిని గుజరాత్ సర్కార్ విడుదల చేసింది. 2002లో గోద్రా రైలు సజీవదహనం, దానిలో కొందరు కరసేవకులు మరణించిన తరువాత జరిగిన మారణకాండలో ఈ దారుణం చోటు చేసుకుంది. బిజెపి పెద్దలు వారికి ఘనస్వాగతాలు పలికి స్వీట్లు పంచారు, వీరకుంకుమలు దిద్దారు. తమ 'ఘన'కార్యానికి కేంద్ర ప్రభుత్వ ఆమోదం ఉందని ఆ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టుకు నివేదించింది. బాధితులుగా ఉన్న తమను దీని గురించి సంప్రదించలేదని, విడుదల గురించి తమకు తెలుపలేదని బిల్కిస్ కుటుంబం పేర్కొన్నది. చిత్రం ఏమిటంటే ఈ నేరగాళ్లను గుజరాత్ ప్రభుత్వం ఆజాదీ కా అమృత మహోత్సవం పేరుతో ఆగస్టు 15న విడుదల చేసింది. నారీశక్తి, మహిళలకు రక్షణ గురించి కబుర్లు చెబుతున్న పెద్దలు ఈ కేసులో రేపిస్టులను విడుదల చేసేందుకు ఎవరినీ ఖాతరు చేయలేదు. కేసు విచారణ జరిపిన సిబిఐ కోర్టు జడ్జి కూడా వీరి విడుదలను వ్యతిరేకించారు." ఈ కేసులో నేరగాళ్లకు, బాధితులకు ఎలాంటి సంబంధమూ లేదు, ఎలాంటి వైరమూ లేదు. బాధితులు ఒక మతానికి చెందిన వారనే కారణాలతో మాత్రమే నేరానికి పాల్పడ్డారు. ఈ కేసులో చిన్న పిల్లలను, గర్భిణీని వదల్లేదు. ఇది అత్యంత హీనమైన విద్వేషపూరిత, మానవత్వం మీదనే జరిపిన నేరం" అని పేర్కొన్నారు. ఇలాంటి రెండింజన్ల పాలనే మణిపూర్‌లో కూడా ఉన్నందున మహిళలను నగంగా తిప్పి, అత్యాచారం చేసిన ఉదంతాన్ని వెల్లడి కాకుండా తొక్కిపెట్టాలని చూశారు. వీడియో వెల్లడి కావటంతో మొక్కుబడి ప్రకటనతో సరిపుచ్చారు. విద్వేషాన్ని రెచ్చగొట్టటంలో ఎవరూ తక్కువ తినటం లేదు. రిజర్వేషన్ల గురించి ఆందోళన తలెత్తితే మణిపూర్‌లో చర్చిలను తగులబెడతారు, మహిళల మీద అత్యాచారాలు చేస్తారు. మత విద్వేషం చెలరేగితే హర్యానాలో ఒక మతానికి చెందిన వారి నివాసాలు, దుకాణాల మీదకు మాత్రమే అక్కడి ప్రభుత్వ అధికారులు బుల్డోజర్లు నడుపుతారు. దేశం ఎటుపోతోంది అని గాదు ఎటు తీసుకుపోతు న్నారు, ఎవరు అన్నది ఆలోచించాల్సిన తరుణం వచ్చింది. దేశంలో ముస్లింలు, దళితుల మీద జరుగుతున్న దాడులను నవోదు చేసేందుకు 2017లో హిందూస్థాన్ టైమ్స్ పత్రిక పూనుకుంది. దాన్ని వెంటనే యాజమాన్యం నిలిపివేసింది, దానికి చొరవ చూపిన సంపాదకుడు రాజీనామా చేసి తప్పుకున్నారు. దీని వెనుక ఎవరి ఒత్తిడి ఉండి వుంటుందో వేరే చెప్పాలా ?

## ఎవ్వరేమన్నను...

నీ గురించి చదివాను విన్నాను తిరిగాను
లోపలున్నావన్నారు బయటన్నారు నీ పక్కనేనన్నారు
గొంతంతా నీగరగరే గతమంతా నీగొంగడే
మావాడివన్నారువాళ్లు, వీల్లేదన్నారు వీళ్ళు
ఎందరొచ్చినా బెదర్లేదు నువ్వు, ఎన్నిదించినా కదల్లేదు
పైగా నవ్వు నీ నడుముకి మరో పూసయ్యింది – వీరుడివి
చూస్తుండగానే మనవూరు మనదేనన్నావ్
ఆడావ్ పాడావ్ పెనవేశావ్ చిక్కుకున్నావ్
తెంచుకున్నావ్ తెంపావ్ నీకునువ్వే తిరగబడ్డావ్
కానివి కాదన్నావ్ ఏ కలైనా ఇక్కడే పండాలన్నావ్
పంథాని పునఃపంకించమన్నావ్ – ధైర్యవంతుడివి
ఇంకా పిసుక్కుచస్తున్నారు కొందరు
మార్పు మానవసహజం అనొప్పుకోరు వాళ్ళు
మార్పు మానవహక్కని గుర్తించలేరు
బయట ఏముందన్న తపన నిషిద్ధం వాళ్ళకి
ఎక్కడో పెద్దాయనొప్పుకోడట. చట్రం. వీళ్ళొప్పుకోలేరు
కొంగుచాటు మనుషులు అంతా దాన్లోపలే.
అన్నావు నువ్వు చట్రానికి ఆవల మనిషున్నాడని, తనకో వాక్కుందని
నేనున్నానన్న ఆ భగవానుడున్నాడని మన పెద్ద పుస్తకం రాసిన ఆ మహానుభావుడున్నాడనీ
స్థిమితపడ్డావ్. శాంతి రుచి చూశావ్
ఆస్వాదిద్దామన్నావ్ జట్టు కడదామన్నావ్ – దార్శనికుడివి
నిన్నెన్నో అనే ఉంటారు అన్నారు అంటారు
అవసరార్థం హత్తుకున్నారు



అంటనంతవరకు
తూట్ల తీర్పులకతీతం నువ్వూపిన ప్రశ్నపతాక
దారులు మారుతున్నాయన్నా నీతో –
ధన్యుడివి!

**చిలుకూరి రామ ఉమామహేశ్వర శర్మ**

## రోగులు పెరుగుతున్నా..

# సమయపాలన పాటించని వైద్యులు

ఆదోని ప్రజాపాలన ప్రతినిధి :మండలం పరిధిలో పెద్దహరివాణం, పెద్దతుంబలం ఆరోగ్య కేంద్రానికి రోగుల తాకిడి పెరిగింది.గ్రామాల్లో కలుషిత నీరు, అపారిశుధ్య వాతావరణంతో దోమకాటు వల్ల ప్రజలు మలేరియా, టైఫాయిడ్, వైరల్ జ్వరాలు, కండ్లకలక ఇతర వ్యాధుల బారిన పడుతూ వైద్యం కోసం వస్తున్నారు. దీంతో రోజువారీ ఒపి 150 నుంచి 200 వరకు నమోదు కావడం విశేషం. మరోవైపు ప్రభుత్వ పాఠశాల, వసతి గృహాల విద్యార్థులు కూడా ఏదో ఒక అనారోగ్యంతో సమీపంలోనే గల ఈ ఆసుపత్రికి వైద్యం కోసం వస్తున్నారు. దీంతో రోగులతో ఆసుపత్రి కిటకిట లాడుతోంది. ఈ సామాజిక ఆరోగ్య కేంద్రంలో 5 నుంచి 10 మంది వరకు వైద్యులు, సిబ్బంది ఉండాల్సి ఉండగా, ఇప్పటి వరకూ నలుగురు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. వైద్యులు స్థానికంగా ఉండేందుకు సరైన సౌకర్యాల్లేక రావడానికి ఆసక్తి చూపడం లేదని అంటున్నారు. గైనకాలజిస్ట్ లేకపోవడంతో




గర్భిణులకు వైద్య సేవలు అంతంత మాత్రమే అందుతున్నాయి. ఉన్నత వైద్యం కోసం పట్టణానికి వెళ్లాల్సి వస్తుంది. ఉదయం 9 గంటల నుంచి 12గంటల వరకు మాత్రమే ఓపీని చూనన్తా వైద్యులు వెళ్లిపోతున్నారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి వేళలో వైద్యులు అందుబాటులో లేకపోవడంతో ఎమర్జెన్సీ కేసులు చూసేవారు లేకుండాపోయారు. దీంతో వైద్యం లభించక ప్రథమ చికిత్స చేసి ఆదోని ఏరియా ఆసుపత్రికి రెఫర్ చేస్తున్నారు.

**సమయపాలన పాటించని వైద్యులు**

గ్రామీణ ప్రాంత పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రారంభించిన ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ విధానంలో వైద్యులు సమయపాలన పాటించక పోవడంతో రోగులకు ఎదురు చూపులు తప్పడం లేదు. 104 వాహనం ద్వారా నెలలో రెండు సార్లు ప్రతి గ్రామంలో వైద్య సేవలు అందించాలి.గ్రామంలో ఉండే రోగులు ఉదయం 8 గంటల నుంచే ఎదురు చూస్తుంటారు. శనివారం మండలం పరిధిలో పెద్దతుంబలం పిహెచ్సిలో ఉదయం 9 గంటలకు రావలసిన వైద్యులు ఉదయం 12 గంటలయినా రాకపోవడంతో క్షేత్ర స్థాయి సిబ్బందే వైద్య సేవలు అందించారు. వైద్యులు, క్షేత్రస్థాయి సిబ్బంది సమయపాలన పాటించక పోవడంతో గంటలతరబడి నిరీక్షించాల్సి వస్తోందని రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారుల పర్యవేక్షణ కొరవడడంతోనే ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయని పలువురు విమర్శిస్తున్నారు.ఈ విషయంపై డిప్యూటీ డిఎమ్హెచ్ఒ వివరణ కోరగా ఆమె స్పందించలేదు.

పెద్దతుంబలం పీహెచ్సీ పరిధిలో విధులు నిర్వహిస్తున్న వైద్యులు సరైన సమయంలో రాకపోవడంతో గర్భిణులు ఆదోని పట్టణానికి రావాల్సి పరిస్థితి ఏర్పడింది.పెద్ద హరివనం పిహెచ్ఎస్సి పరిధిలో విధులు నిర్వహిస్తున్న వైద్యులు,సిబ్బందిసరైన సమయం రావడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అలాగే గ్రామాలలో ఏఎన్ఎంలు కూడా సమయం పాలన పాటించాలని గ్రామస్తులు కోరుతున్నారు.పట్టణంలోని అరుణ్ జ్యోతి నగర్ లోని అర్బన్ హెల్త్ సెంటర్లో విధులు నిర్వహిస్తున్న వైద్యురాలు శుక్రవారం ఉదయం సెంటర్లో హాజరు వేసుకొని, అదనంగా రెండు రోజులు హాజర్ వేసుకొని మరి విధులకు డుమ్మా కొట్టారు.

హెల్త్ సెంటర్కు ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో వచ్చినప్పుడు వైద్యురాలు హాజరు వేసుకొని అందుబాటులో లేకపోతే ఎలా అని వార్డులోని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.దీనిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

**ఆసుపత్రిలో లభించని సేవలు : రాజు,పెద్దతుంబలం**

ప్రభుత్వాస్పత్రిలో రోగులకు సరైన సేవలు లభించడం లేవని, ఆదివారం, సెలవు దినాలు వస్తే వైద్యులు ఉండడం లేదు. మధ్యాహ్నం వరకే ఓపీ చూస్తూ వైద్యులు వెళ్లిపోతున్నారు. దీంతో రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వాసుపత్రిలో పని చేస్తున్న సిబ్బంది కూడా దురుసుగా ప్రవర్తిస్తున్నారని రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## జవాబుదారీతనం పెంచిన సీఎం జగన్: రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు



విజయవాడ ప్రజా పాలన ప్రతినిధి : రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత పరిపాలనలో పారదర్శకత, అధికారులలో జవాబుదారీతనాన్ని పెంచారని ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. 31 వ డివిజన్ 206 వార్డు సచివాలయ పరిధిలో శనివారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, స్థానిక కార్పొరేటర్ పెనుమత్స శిరీష సత్యంతో కలిసి ఆయన పాల్గొన్నారు. పసుపుతోటలో విస్తృతంగా పర్యటించి 280 గడపలను సందర్శించారు. ప్రజలకు ప్రభుత్వం అందించిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అడుగడుగునా ప్రజలు కనబరుస్తున్న అభిమానం, ఆప్యాయతలను చూస్తుంటే రాబోయే రోజుల్లో కూడా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందనడంలో ఎటువంటి సందేహం లేదన్నారు. సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి 50 నెలల పాలనపై అన్ని వర్గాల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని ప్రభుత్వ పథకాలతో తమ జీవితాల్లో వెలుగులు నిండాయని సంతోషంగా చెబుతున్నారని మల్లాది విష్ణు అన్నారు. అలాగే ఒక సచివాలయ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం ముగించుకున్న వెనువెంటనే అభివృద్ధి పనులకు అంచనాలు సిద్ధం చేసుకుని.. మరో సచివాలయానికి వెళ్లే లోపు పనులు ప్రారంభించుకున్నట్లు వెల్లడించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. నేనంటే నేను ముఖ్యమంత్రి అంటూ చంద్రబాబు, పవన్ కళ్యాణ్ మాట్లాడటం చూసి ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో సుస్థిర ప్రభుత్వాన్ని నెలకొల్పిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే తమ మద్ధతు అని ప్రజలందరూ ఘంటాపథంగా చెబుతున్నారన్నారు. రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ స్ఫూర్తితో రాష్ట్రంలో సీఎం జగన్ పాలన సాగిస్తున్నారని మల్లాది విష్ణు పేర్కొన్నారు. అధికారంలో ఉండగా దళితులలో ఎవరైనా పుట్టాలనుకుంటారా అని అవమానించిన వ్యక్తి చంద్రబాబు అని గుర్తు చేశారు. కానీ తొలి కేబినెట్ లో దళిత మహిళకు హోమ్ మంత్రిగా స్థానం కల్పించిన ఘనత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అది చూసి ఓర్వలేక కోనసీమ జిల్లాలో చంద్రబాబు నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. మరోవైపు అధికారంలో ఉండగా ఆర్టీసీ ఛార్జీలు పెంచి ప్రజల నడ్డి విరిచిన చంద్రబాబు.. బస్సు ఎక్కి చేస్తున్న కొత్త డ్రామాలను ప్రజలు గమనిస్తున్నారని మల్లాది విష్ణు అన్నారు. రానున్న ఎన్నికల్లో మరోసారి గట్టిగా బుద్ధి చెప్పేందుకు ప్రజలందరూ సంసిద్ధంగా ఉన్నారని తెలియజేశారు. కార్యక్రమంలో సీడీఓ జగదీశ్వరి, నాయకులు మానం వెంకటేశ్వరరావు, మురళీ కృష్ణంరాజు, బెజ్జం రవి, అంగిరేకుల విజయ్, అన్ని శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో డిస్టిక్ లెవెల్ కన్సిలేషన్

### పాల్గొన్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణాసారిక

మచిలీపట్నం : ఆగస్ట్ 19, ప్రజాపాలన :హైకోర్టు, ఆంధ్రప్రదేశ్ లో ఏర్పాటు చేయబడిన 'జువినైల్ జస్టిస్ కమిటీ' యొక్క ఆదేశానుసారం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ వారి ఆధ్వర్యంలో, శనివారం డిస్టిక్ లెవెల్ కన్సిలేషన్ నిర్వహించడ మైనది. జిల్లా ఈ న్యాయ సేవాధి. కార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక ఈ కార్యక్రమంలో పాల్గొని జువెనైల్ జస్టిస్ 'కమిటీ' వారు ఇచ్చిన ఆదేశాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.వి రామకృష్ణయ్య , పోలీస్ అధికారులు, సంబంధిత గవర్నమెంటు అధికారులు అందరూ పాల్గొని బాలలకు సంబందించిన వివిధ అంశాలు అనగా బాలలు నేరాలు చేయకుండానిర్పందానికి ఏవిధంగా అరికట్టాలి, పుదరావాసం మరియు ప్రత్యామ్నాయాలు పునరావాసం మరియు పునరుద్ధరణ పద్ధతులు, మరియుపిల్లల స్నేహపూర్వ క విధానాలు గురించి చర్చించారు.జువినైల్ జస్టిస్ బోర్డు' ప్రిన్సిపల్ మేజిస్ట్రేట్' ని. రాజశేఖర్,అడిషనల్ డిసిపి వెంకటరత్నం పాల్గొన్నారు.

## అనంతపురంలో జరిగే రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులు జయప్రదం చేయండి: ఆర్ యు యస్ ఫ్



ఎమ్మిగనూరు ప్రజాపాలన ప్రతినిధి : యెమ్మిగనూరు నగరంలో జూనియర్ కాలేజీ లో ఆర్ యు యస్ ఫ్ రాయలసీమ యునైటెడ్ స్టూడెంట్ ఫెడరేషన్యెమ్మిగనూరు లో నూతన కమిటీ ఏర్పాటు చేసి అనంతపురంలో జరిగేరాష్ట్రస్థాయి శిక్షణ తరగతుల కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్ యు యస్ ఫ్ జిల్లా అధ్యక్షులు రఘునాథ్ మాట్లాడుతూ రాజుల కాలంలో మన రాయలసీమ జిల్లాలో రత్నాలను రాశులుగ పోసి అమ్మేటటువంటి వారు కానీ ఇప్పుడు తినడానికి తిండి తాగడానికి నీళ్లు, లేనటువంటి పరిస్థితుల్లోమన రాయలసీమ ఉంది ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా వారి సొంత స్వలాభాలకే చూసుకుంటున్నారే తప్ప ముఖ్యమంత్రి రాయలసీమను పట్టించుకున్న పాపాన పోలేదు. అప్పటి కాలంలో రాజులురాయలసీమ ను రతనాలసీమగా మార్చారు, ఈ కాలంలోరాజకీయ నాయకులురాళ్లసీమగా మార్చారు.ఇకనైనారాజకీయ నాయకులు వారి సొంత లాభాలు చూసుకోకుండా రాయలసీమ జిల్లాల్లోఉన్న పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలని వారు తెలిపారుఆర్ యు యస్ ఫ్ నాయకులు జలంధర్, చిన్నారెడ్డి, ఓం దాస్, రాము, రవి, శివ,కృష్ణ, దస్తగిరి,రవీంద్ర,సుదర్శన్, తదితర నాయకులు పాల్గొన్నారు

## రాష్ట్రంలో సచివాలయాల ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి అలాగే రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలి: డి యస్ ఫ్ డిమాండ్



ఆదోని ప్రజాపాలన ప్రతినిధి : ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ లో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డి యస్ ఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ధనాపురం ఉదయ్ మాట్లాడుతూ .....జిల్లా లో గ్రామ, వార్డు సచివాలయాల్లో వివిధ కేటగిరీలకు చెందిన ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని.2020 నుంచి సచివాలయ ఖాళీల నియామక నోటిఫికేషన్ ప్రభుత్వం భర్తీ చేయకపోవడంతో ప్రస్తుతం పనిచేస్తున్న ఉద్యోగులపై పనిభారం పెరుగుతుందన్నారు. జిల్లా లో గ్రామ, వార్డు సచివాలయాల్లో పోస్టులు ఖాళీగా ఉన్నాయి. సచివాలయాల్లో ప్రభుత్వానికి సంబంధించిన వివిధ సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు అమలులో విశేష కృషి చేస్తున్న సచివాలయాల ఉద్యోగుల ఖాళీలను భర్తీ చేయకపోవడంతో సేవలపై ప్రభావం పడుతుందన్నారు. ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిచ్చిన సచివాలయాల్లో ఖాళీలను భర్తీ చేయకపోవడం విచారకరమన్నారు. గ్రూపు 1, గ్రూపు 2, డిఎస్సీ, ఇతర ప్రభుత్వ శాఖల్లో ఖాళీలను భర్తీ చేయకపోవడంతో నిరుద్యోగులు సచివాలయ ఉద్యోగాలపై ఆశతో ఎదురు చూస్తున్నారన్నారు. ప్రభుత్వం సచివాలయాల ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసి నియామకాలకు తగిన ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఖాళీల భర్తీకి జాప్యం చేస్తే నిరుద్యోగులను సమీకరించి పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డి యస్ ఫ్ నాయకులు చలపతి అరుణ్ వంశీ కిరణ్ పాండు రాజు ఉమాపతి సురేష్ అనిల్ బిమరెడ్డి తేజ తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలులో లలిత జ్యుయెలర్స్ నూతన షోరూం ప్రారంభం



కర్నూలు ప్రజాపాలన ప్రతినిధి :కర్నూలు నగరం లో నూతన లలిత జ్యుయెల్లర్స్ షోరూం ను శనివారం పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ ప్రారంభించారు. కర్నూలు నగరం, మేడం కాంపౌండ్ లో నూతనంగా నిర్మించిన లలిత జ్యుయెల్లర్స్ షోరూం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిలుగా వారు హాజరై రిబ్బన్ కట్ చేసి అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి "లలితా జ్యుయెల్లర్స్ నూతన షో రూమ్" ను లాంఛనంగా ప్రారంచారు..ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి సతీమణి, ఉమామహేశ్వరమ్మ, రాజ్యసభ మాజీ సభ్యుడు టిజి వెంకటేష్, , కర్నూలు పార్లమెంట్ సభ్యులు ఎస్.సంజీవ్ కుమార్, ,కర్నూలు నగర మేయర్ .బీవై.రామయ్య ,డిప్యూటీ మేయర్ సిద్దారెడ్డి, రేణుక ,వార్డ్ కార్పొరేటర్ విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## ఈ క్రాఫ్ట్ బుకింగ్ సమస్యలపై డిప్యూటీ తాసిల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న ఎంపీఈవోస్, వి ఏ ఎస్



నందిగామ ఆగస్టు 19 ప్రజా పాలన ప్రతినిధి: రైతు లకు ఈ క్రాఫ్ట్ బుకింగ్ చేసే సమయంలో ఎదుర్కొం టున్న సమస్యలపై సచివాలయ సిబ్బంది అయిన ఎంపి వి ఏ ఎస్ ఏ ఎస్ లు స్థానిక డిప్యూటీ తాసిల్దార్ రెబ్కారాణికి వ్యవసాయ సంచాలకులకుమండల వ్య వసాయ అధికారికి రిప్రజంటేషన్ అందించారు. ఈ క్రాఫ్ట్ బుకింగ్ సమస్యలను త్వరితగతిన పరిష్కరిం చాలని వారు కోరారు.

## రోగులకు పండ్లు పంచిన మెగా అభిమానులు



మొగల్తూరు, ఆగస్టు 19 (ప్రజాపాలన ప్రతినిధి) : ప్రముఖ సినీనటుడు, మాజీ కేంద్రమంత్రి మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలలో భాగంగా శనివారం మొగల్తూరు మండల చిరంజీవి యువత ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మొగల్తూరు మండల చిరంజీవి యువత అధ్యక్షుడు దాసరి కృష్ణాజీ మాట్లాడుతూ ఈనెల 22 వ తేదీన మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరంలో చిరంజీవి అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని రక్తదానం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మెగా అభిమానులు కోపల్లి శ్రీనివాస్, లక్కు బాబి, గుగ్గిలపు శివరామకృష్ణ, గన్నాబత్తుల రామ్ కుమార్, ముక్కు.గిరి, చెన్నంశెట్టి నాగు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ కమిటీ అధ్యక్షుని పరామర్శించిన టిడిపి మహిళా నేత పులివర్తి సుధా రెడ్డి



తిరుపతి జిల్లా, చంద్రగిరి మండలం, ఆగస్టు 19 (ప్రజాపాలన న్యూస్): ఆరోగ్యంతో బాధపడుతున్న చంద్రగిరి మండలం , మల్లయ్య పల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు మహేష్ గారిని శనివారం చంద్రగిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని గారి సతీమణి పులివర్తి సుధా రెడ్డి పరామర్శించారు. మహేష్ గారి ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు.అధైర్య పడవద్దనీ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు...,మహేష్ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. అంతేకాకుండా మహేష్ తొందరగా కోలుకొని పార్టీ కార్యకలాపాలలో చురుగ్గా పాల్గొనాలని సుధా రెడ్డి గారు కాంక్షించారు.

## కార్వేటినగరం వేణుగోపాలుని సన్నిధిలో అన్నదానం



కార్వేటినగరం ఆగస్టు 19(ప్రజాపాలన): వేణుగోపాలస్వామి ఆలయ ఆవరణలో ప్రభుత్వ వైద్యులచే అన్నదానం. కార్వేటినగరం మండలం లోని రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ ఆవరణలో సామాజిక ఆరోగ్య కేంద్రం లోని డాక్టర్ లక్ష్మీపతి ఆధ్వర్యంలో వైద్యాధికారులచే అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ స్వామి వారి ఆశీస్సులతో ప్రజలు ఆరోగ్యంగా ఉండేలా ఆశీర్వదించాలని స్వామివారిని వేడుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారి సురేష్ కుమార్ మాట్లాడుతూ స్వామివారి ఆలయం వద్ద అన్నదానం నిర్వహించిన ప్రభుత్వ వైద్యులకి స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, భక్తులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## ఈ కౌలు రైతు ఆత్మహత్యకు కారణం ఎవరు..?



నందవరం ప్రజాపాలన ప్రతినిధి :కర్నూలు జిల్లా నందవరం మండలం గురజాల గ్రామంలో కురువ బీరప్ప అనే కౌలు రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. సుమారు 10 ఎకరాలు పొలం కౌలుకు వేసుకున్న బీరప్ప వరి పంట సాగు చేసుకుంటున్నాడు. తుంగభద్ర నదిలో నీరు అడుగంటిన నేపథ్యంలో పొలానికి నీరు పెట్టుకునేందుకు అవకాశం లేక అప్పు చేసి పెట్టిన కనీసం పెట్టుబడి కూడా చేతికి వస్తుందో లేదో అన్న మనస్తాపంతో బీరప్ప ఆత్మహత్య చేసుకున్నాడు. సరైన సమయంలో వర్షాలు రాకపోవడం, తుంగభద్ర నదికి టిబి డ్యాం నుండి ఇంత వరకు రావాల్సిన నీరు రాకపోవడం.. రైతులు వేసుకున్న పంటకు నీరు అందక ఎండిపోయేందుకు సిద్దంగా ఉండటంతో పాటు దీనిపై ప్రభుత్వం ఇంత వరకు స్పందించకపోవడం ఈ ఆత్మహత్యకు కారణాలు అని చెప్పవచ్చు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి టిబి డ్యాం నుండి నీరు విడుదల చేసేలా కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడకపోతే వేలాది మంది రైతుల పరిస్థితి దారుణంగా మారే ప్రమాదం ఖచ్చితంగా ఉంది.

## జనసైనికుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం చేసిన బొర్రా



రాజుపాలెం ప్రజాపాలన : రాజుపాలెం గ్రామంలో వల్లం శెట్టి శివమ్మ గారు కొద్దిరోజుల క్రితం మరణించడం జరిగినది. ఈ విషయాన్ని సత్తెనపల్లి నియోజకవర్గ నాయకులు బొర్రా వెంకట అప్పారావు గారికి తెలియజేయగా ఈరోజు వడ్డవలిలోని వారి గృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం చేయడం జరిగినది. జనసేన పార్టీ వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజుపాలెం మండల అధ్యక్షులు తోట నరసయ్య, సత్తనపల్లి ఏడవ వార్డు కౌన్సిలర్ రంగిశెట్టి సుమన్, ప్రోగ్రామింగ్ కమిటీ సభ్యులు బత్తుల కేశవ, సత్తెనపల్లి రూరల్ మండల అధ్యక్షులు నాదెండ్ల నాగేశ్వరరావు, రాజుపాలెం గ్రామ అధ్యక్షులు నారం శెట్టి కోటేశ్వరరావు, పెమ్మా రమేష్, తోట ముసలయ్య, గోపి, మైనారిటీ నాయకులు జాన్ పీరా, గ్రామ జనసైనికులు పాల్గొనడం జరిగినది..

## ఆంధ్రప్రదేశ్ లో మళ్లీ సీఎం గా చంద్రబాబు వస్తేనే ప్రజలు సంతోషంగా ఉంటారు

**నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు**



పల్నాడు జిల్లా .నరసరావుపేట రూరల్ .ఆగస్టు 19 (ప్రజా పాలన ప్రతినిధి) :ఆంధ్రప్రదేశ్ లో మళ్లీ సీఎంగా చంద్రబాబు వస్తేనే ప్రజలు సంతోషంగా ఉంటారని నరసరావుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ డాక్టర్ చదరవద్ అరవింద్ బాబు అన్నారు శనివారం నరసరావుపేట మండలం పమిడిపాడు గ్రామం నందు ఐ టిడిపి సభ్యులు మరియు గ్రామ నాయకులు భవిష్యత్తుకు గ్యారెంటీ మరియు ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు పాల్గొని ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ వైఫల్యాలను మరియు మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా డా.చదలవాడ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాలను విస్మరించి, అభివృద్ధిని వెనక్కినెట్టిందన్నారు. ధరల పెరుగుదల, ఆదాయ క్షీణతతో ప్రజల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత కనిపిస్తోందన్నారు. మళ్లీ చంద్రబాబు సీఎం అయితేనే రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, ఐటీడీపీ సభ్యులు గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కదం తొక్కిన పసుపు దళం

**యువగళానికి భారీగా తరలి వెళ్లిన తెలుగుతమ్ముళ్లు**



నందిగామ ఆగస్టు 19 ప్రజా పాలన ప్రతినిధి నారా లోకేష్ యువగలం పాదయాత్ర ఉమ్మడి కృష్ణా జిల్లాలో అడుగుపెడుతున్న సందర్భంలో నియోజ కవ ర్గం నుంచి పసుపుదళం మాజీ ఎమ్మెల్యే తంగిరా ల సౌమ్య ఆధ్వర్యంలో కదం తొక్కారు. తెలుగు త మ్ము ళ్ల వాహనాలకు మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌ మ్య జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూయువగళం ఐదు కోట్ల ఆంధ్రుల ప్రజా స్వరం. రాష్ట్ర ప్రయోజనార్థం పాదయాత్ర నాడే యు వనేత నారా లోకేష్ తెలియజేశారన్నారు సహకరిస్తే పాదయాత్ర.అడ్డుకుంటే దండయాత్రేనని ఆమె ఘా టుగా విమర్శించారుయువనేత నారా లోకేష్ ఎం డనకా, వాననకా, రేయి అనకా పగలనకా వేస్తున్న ప్ర తి అడుగు రాష్ట్ర సంక్షేమం కోసమేనన్నారు. ఈ కా ర్యక్రమంలో పార్టీ కార్యకర్తలు అభిమానులు ప్రజలు విరివిగా పాల్గొన్నారు

## ప్రజలందరూ మంచి మనసుతో...

# వైసీపీ ప్రభుత్వాన్ని దీవించాలి

**మీ అందరి ఆశీర్వాదాలు మన సీఎం జగన్‌పై మన వైసీపీ ప్రభుత్వం పై ఎల్లవేళలా ఉండాలి**

**నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి**





పల్నాడు జిల్లా. నరసరావుపేట .ఆగస్టు 19 (ప్రజా పాలన ప్రతినిధి.): ప్రజా సంక్షేమ పథకాలతో ప్రజల గౌరవాన్ని పెంచుతూ వారి భవిష్యత్ కు పూర్తి భరోసాను కల్పిస్తున్న మన జగనన్న ప్రభుత్వం అని నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం నరసరావుపేట పట్టణంలోని 20, 21వ వార్డ్ అనగా రామిరెడ్డి పేట సంబంధించిన సచివాలయానికి గాను సంక్షేమ పథకాలు ద్వారా ఈ నాలుగు సంవత్సరాలు గాను 13.00 కోట్ల రూపాయలుతో అభివృద్ధి చేశారు. గడప గడపకు మన పభుత్వం కార్యక్రమంలోని భాగంగా నరసరావుపేట పట్టణంలోని 21వ వార్డ్ అనగా రామిరెడ్డి పేట పాత పోస్ట్ ఆఫీస్ ఏ మసీదు దగ్గర నుండి ఇంటింటా గడప గడపకు ప్రచారంలో పాల్గొన్న లినరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి .ఈ సందర్భంగా డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నాలుగేళ్ల కాలంలో అందించిన సంక్షేమ పథకాలను వివరించడంతో పాటు మన ప్రభుత్వం వచ్చాక కలిగే మేలును వారికి వివరించి ప్రభుత్వ పనితీరు గురించి వారిని అడగగా తమకు జగన్ ప్రభుత్వం వచ్చాక చాలా మేలు జరుగుతుంది అని ఎమ్మెల్యే కి తెలుపగా వారి వద్దనుంచి ఆశీర్వాదములు తీసుకున్న లినరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి. మళ్లీ జగన్ ని ఆశీర్వదించాలని కోరారు. డా.గోపిరెడ్డి ప్రతి గడపకు వెళ్లి లబ్ధిదారుల తలుపు తట్టి మరీ వారినీ ఆప్యాయంగా పలకరించి మన గౌరవ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఈ కాలంలో అందిస్తున్న సంక్షేమ ఫలాలను నేరుగా వారికి వివరించి వారు పొందుతున్న లబ్ధిని గుర్తుచేస్తూ గతంలో ఎన్నడూ లేనివిధంగా తమ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వచ్చాక తమ ఇంటి పెద్ద కొడుకుగా..., కన్న కొడుకు...,పెద్ద అన్నగా...,మీకు అండగా నిలుస్తున్నారు అని తెలుపుతూ మీ అందరి ఆశీర్వాదాలు మన సీఎం జగన్ పై మన వైసీపీ ప్రభుత్వం పై ఎల్లవేళలా ఉండాలని, మంచి మనసుతో దీవించాలి అని డా.గోపిరెడ్డి తెలిపారు.. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు గడిచిన నాలుగేళ్ల కాలంలో సంక్షేమ పథకాలు అందజేసిన చరిత్ర ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ జగన్ కి కే దక్కిందన్నారు అని గౌరవ శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి . ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మరియు సిబ్బంది ఎలక్ట్రికల్ ఏడిఈ, ఏఈ, హౌసింగ్ ఏఈ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వివిధ శాఖల కార్పొరేషన్ చైర్మన్లు మరియు డైరెక్టర్లు, వార్డు ఇన్చార్జీలు, వార్డు మెంబర్లు, సచివాలయ కన్వీనర్లు, మహిళా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ, పోతురాజుల ప్ర తిష్ట మహోత్సవాలలో మొండితోక జగన్ మోహన్ రావు



చందర్లపాడు ఆగస్ట్ 19 ప్రజా పాలన ప్రతినిధి: మండ లంలోని తోటరావులపాడు గ్రామంలో శనివారం అ త్యంత వైభవంగా నిర్వహించిన శ్రీ ముత్యాలమ్మ అ మ్మవారు, పోతురాజుల ప్రతిష్ట మహోత్సవాలలో శా సనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రా వు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారుముందు గా ప్రతిష్ట మహోత్సవాలకు విచ్చేసిన ఎమ్మెల్యేని స్థా నిక వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ స్తు లు ఘన స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు చేయించారుఅనంతరం ఎమ్మెల్యే వేదమంత్రోచ్చారణతో ఆ శీర్వదించిన వేద పండితులు, శాలువతో సత్కరించా రు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయ స్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తుడా చైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ ఆధ్వర్యంలో.. పాకాల టిడిపి నుంచి వైఎస్ఆర్సీపీలో చేరిన యువత



తిరుపతి రూరల్, ఆగస్టు 19, (ప్రజాపాలన న్యూస్): తుడా చైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో పాకాల మండలం టిడిపికి చెందిన యువత వైఎస్ఆర్సీపీ కండువాలు కప్పుకున్నారు. పాకాల మండలంలోని మద్దినాయన పల్లి పంచాయతీ.. కొత్తవడ్డి పల్లికి చెందిన టీడీపీ యూత్ లీడర్లు ఎం.శశికుమార్, బి.నరేష్, కే.లక్ష్మీపతి తదితరులకు మోహిత్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానం పలికారు. శనివారం తుమ్మలగుంటలోని మోహిత్ రెడ్డి నివాసం వద్ద ఈ కార్యక్రమం జరిగింది. యువనేత మోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్సీపీ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని స్పష్టం చేశారు. పార్టీ సిద్ధాంతాలు, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సేవా నిరతికి ఆకర్షితులమై వైఎస్ఆర్సీపీలో చేరినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోగరాల హరిప్రసాద్ రెడ్డి, ఈశ్వరయ్య, శివ, కీర్తి శేఖర్, సిద్దయ్య, మోహన్, వెంకటేష్, లోకనదం, నాగరాజ, మారయ్య, మని, తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం: ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట ఆగస్టు 19 ప్రజా పాలన ప్రతినిధి పట్టణ పరిధిలోని ఏడవ సచివాలయం వద్ద గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను పాల్గొన్నారుసమీపంలో ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని ఆయన సందర్శించారుఈ సం దర్భంగా ఉదయభాను మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలుచేసిన వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం స త్ఫలితాలనిస్తోంది అని అన్నారు. పేదరికంతో గర్భి ణులు సరైన పౌష్టికాహారం తీసుకోకపోవడంతో రక్త హీనతకు గురవుతున్నారు అని వారికి పుట్టిన బిడ్డ లు ఆరోగ్య సమస్యలతో సతమతమవుతున్నా రు.దీనిని గుర్తించిన ప్రభుత్వం తల్లీబిడ్డల ఆరోగ్యం కోసం అదనపు పౌష్టికాహారం అందించాలని నిర్ణయించి వైయస్సార్ సంపూర్ణ పోషణ పథకాన్ని ప్రవేశ పెట్టారని తెలిపారు.ప్రభుత్వం అందజేస్తున్న వైయ స్సార్ సంపూర్ణ పోషణ కిట్ లను సద్వినియోగం చేసుకోవాల ని అన్నారు

## గడపగడపలో స్వామికి ఘన స్వాగతం



చిత్తూరు జిల్లా, పెనుమూరు (ప్రజాపాలన న్యూస్): గంగాధర నెల్లూరు నియోజకవర్గం, పెనుమూరు మండలం, సాతంభాకం పంచాయతీ, ఎస్ రామాపురం గ్రామం లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి విచ్చేసి పంచాయతీలోని పలు గ్రామాలలో ఆయనను గజమాలు, హారతులతో స్వాగతిస్తూ సర్పంచ్ కృష్ణారెడ్డి ఎంపీటీసీ యశోద రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ చంద్రబాబు పుంగనూరు పర్యటనలో భాగంగా అలజడులు సృష్టించి ప్రజలను భయకంపితులు చేసి కల్లోలం సృష్టించాలని చంద్రబాబు ప్రయత్నించిన పోలీస్ అధికారులు సమన్వయంతో చాకచక్యంగా చంద్రబాబు కుట్రలను తిప్పి కొట్టారని తెలిపారు. చంద్రబాబు,పవన్ కళ్యాణ్ చేస్తున్న పన్నాగాలు కారణంగా ప్రజలలో వీరు బలహీనం అవుతున్నారని మీడియా వాస్తవాన్ని ప్రజలకు చూపడంలో శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



నందిగామ ఆగస్టు 19 ప్రజాపాలన ప్రతినిధి మండల పరిధిలోని మునగచర్లగ్రామంలో "గడపగడపకు- మ న ప్రభుత్వం" నిధులు రూ.8 లక్షలతో నూతనంగా ని ర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శాసనసభ్య లు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావుశనివారం శంకుస్థాపన నిర్వహించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించేం దుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తగిన నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వ చ్చాక రాష్ట్రంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేశా రన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో సిసి రోడ్లు, తాగునీటి సౌకర్యం, డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టి 90% పనులు పూర్తి చేశామని తెలిపారు. గత టిడిపి ప్రభుత్వం గ్రామాల్లో మౌలిక వసతుల కల్ప నకు నిధులు మంజూరు చేయకపోవడంతో అభివృ ద్ధికి నోచుకోలేదన్నారు. ప్రజా సంక్షేమం కోసం వైయ స్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి గ్రామాల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తుందని చెప్పారుఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# సినిమా షో

## టాక్.."గేమ్ చేంజర్" రిలీజ్ అప్పుడా?




గ్లోబల్ మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా కియారా అద్వానీ హీరోయిన్ గా ఇండియన్జేమ్స్ కేమరూన్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కిస్తున్న సెన్సేషనల్ పాన్ ఇండియా చిత్రం "గేమ్ చేంజర్" కోసం అందరికీ తెలిసిందే. మరి ఈ చిత్రం ఇప్పుడు దశల వారీగా షూటింగ్ జరుపుకుంటూ ఉండగా ఈ చిత్రం రిలీజ్ కోసం ఎప్పటి నుంచో అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. కానీ ఈ రిలీజ్ ఎప్పుడు అనేది మాత్రం ఇప్పటివరకు అందని ద్రాక్ష లానే మిగిలిపోగా ఆల్రెడీ రిలీజ్ పై అయితే తుది నిర్ణయం శంకర్ గారిదే అని నిర్మాత దిల్ రాజు క్లారిటీ ఇచ్చేసారు. అయితే లేటెస్ట్ గా మరో బజ్ ఈ సినిమా రిలీజ్ పై వినిపిస్తుంది. దాదాపు ఈ చిత్రం థియేటర్స్ లో వచ్చేసరికి మరో ఏడాది పట్టేలా ఉందని రూమర్స్ వినిపిస్తున్నాయి. అంటే మళ్ళీ వచ్చే ఏడాది ఆగస్ట్ లో అయితే ఈ చిత్రం రిలీజ్ ఉ ంటుందట. మరి ఇది ఎంతవరకు నిజం అనేది మేకర్స్ క్లారిటీ ఇచ్చేవరకు అయితే సస్పెన్స్ గానే ఉంటుంది.

## చరణ్ కొత్త సినిమా స్పీడప్



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ప్రస్తుతం శంకర్ దర్శకత్వంలో గేమ్ ఛేంజర్ సినిమా లో నటిస్తున్న విషయం తెల్సిందే. దిల్ రాజు నిర్మిస్తున్న గేమ్ ఛేంజర్ సినిమాను సంక్రాంతి సందర్భంగా వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేందుకు గాను ఏర్పాట్లు చేస్తున్నారు. భారీ అంచనాల నడుమ రూపొందుతున్న గేమ్ ఛేంజర్ సినిమా కచ్చితంగా రికార్డు స్థాయి విజయాన్ని సొంతం చేసుకోవడం ఖాయం అనే నమ్మకంతో అంతా వెయిట్ చేస్తున్నారు. ఒక వైపు గేమ్ ఛేంజర్ సినిమాలో నటిస్తూనే మరో వైపు బుచ్చిబాబు సినిమా షూటింగ్ లో రామ్ చరణ్ పాల్గొనేందుకు ఓకే చెప్పాడని తెలుస్తోంది. రామ్ చరణ్, బుచ్చిబాబు కాంబో సినిమా ప్రీ ప్రొడక్షన్ వర్క్ ఇన్నాళ్లు మందకోడిగా సాగాయి. చరణ్ అతి త్వరలోనే షూటింగ్ కు డేట్లు ఇవ్వడంతో ప్రీ ప్రొడక్షన్ వర్క్ హడావుడి మొదలు అయింది. ఇప్పటికే రెహమాన్ మ్యూజిక్ వర్క్ మొదలు అయిందట. రెహమాన్ తాను చరణ్ సినిమాకు వర్క్ చేస్తున్నట్లుగా చెప్పుకొచ్చాడు. గేమ్ ఛేంజర్ సినిమా షూటింగ్ పూర్తి కాకుండానే కొత్త సినిమా పనులు మొదలు పెట్టబోతున్నట్లుగా కూడా సమాచారం అందుతుంది. ప్రస్తుతం బుచ్చిబాబు లొకేషన్స్ వేటలో ఉన్నాడు. స్క్రిప్ట్ వర్క్ దాదాపుగా పూర్తి అయింది. అతి త్వరలోనే సినిమాను మొదలు పెట్టబోతున్నట్లుగా తెలుస్తోంది. చరణ్ కొత్త సినిమా పనులు స్పీడ్ అవ్వడంతో అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వచ్చే ఏడాదిలోనే బుచ్చి బాబు సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉ న్నాయి.

## "బిగ్ బాస్ 7" పై కమల్ హాసన్ లేటెస్ట్ పోస్ట్!




స్మాల్ స్క్రీన్ ఫార్మాట్ లో సక్సెస్ అయినటువంటి పలు షోస్ లో వాటి అన్నిటికి డిఫరెంట్ గా వచ్చిన సెన్సేషనల్ బిగ్గెస్ట్ రియాలిటీ షో బిగ్ బాస్ కూడా ఒకటి. మరి హిందీ సహా మన దేశంలో ఉన్న అన్ని ముఖ్య భాషల్లో కూడా ఈ సూపర్ సక్సెస్ ఫుల్ గా రన్ అవుతుంది. ఇక మన తెలుగు సహా అటు తమిళ్ లో కూడా ఈ షో ఒకేలా మొత్తం 6 సీజన్లను కంప్లీట్ చేసుకోగా మన తెలుగు సీజన్ కూడా ఇపుడు 7వ సీజన్లోకి అడుగు పెట్టగా అటు తమిళ్ లో కూడా 7వ సీజన్ కూడా స్టార్ట్ కాబోతుంది.అయితే మన దగ్గర రెగ్యులర్ హోస్ట్ గా కింగ్ నాగార్జున ఫిక్స్ కాగా తమిళ్ నుంచి అయితే లోకనాయకుడు కమల్ హాసన్ ఫిక్స్ అయ్యారు. మరి తాను లేటెస్ట్ గా బిగ్ బాస్ 7 పై ఇంట్రెస్టింగ్ అప్డేట్ అందించారు. ఓ ఇంట్రెస్టింగ్ ప్రోమో కట్ తో తాము ఎప్పుడు వాచ్ చేస్తూనే ఉంటాము అన్నట్టుగా తన స్టైల్ పోస్ట్ ఇప్పుడు పోస్ట్ చేయగా అది వైరల్ గా మారింది. ఇక కమల్ టెలివిజన్ షోస్ తో పాటుగా మరోపక్క పలు భారీ చిత్రాలు కూడా చేస్తున్న సంగతి తెలిసిందే.

## శృతి హాసన్‌కి గోతులు తీసేవారు ఎవరబ్బా?



యూనివర్శల్ స్టార్ కమల్ హాసన్ కూతురు అయినా కూడా ఒక స్టార్ కిడ్ గా కాకుండా సొంతంగా ఇండస్ట్రీలో అడుగు పెట్టి మంచి గుర్తింపును దక్కించుకున్న ముద్దుగుమ్మ శృతి హాసన్. బాలీవుడ్ లో తన అదృష్టంను పరీక్షించుకున్న శృతి హాసన్ తెలుగు లో గబ్బర్ సింగ్ తో మొదటి విజయాన్ని సొంతం చేసుకుని అక్కడ నుండి వెనక్కి తిరిగి చూసుకోలేదు. ఈ మధ్య కాలంలో హిందీ సినిమా లు మరియు సిరీస్ లతో పాటు తమిళం ఇంకా తెలుగు భాషల సినిమాల్లో నటిస్తూ దూసుకు పోతుంది. హీరోయిన్ గా ఈమె స్థాయి ఏ రేంజ్ ఉందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. భారీ అంచనాల నడుమ రూపొందిన వాల్తేరు వీరయ్య మరియు వీర సింహారెడ్డి సినిమా ల్లో నటించి మెప్పించింది. ఈ మధ్య కాలంలో ఈమె రెగ్యులర్ గా తన ప్రియుడు శాంతను గురించి పోస్ట్ లు చేస్తూ ఉండేది. కానీ తాజాగా ఈమె సోషల్ మీడియాలో షేర్ చేసిన ఒక పోస్ట్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఆ పోస్ట్ లో... ఈ మధ్య కాలంలో నేను కొందరిని గమనిస్తున్నాను. వాళ్లు గోతులు తీస్తున్నారు. అయితే వారికి తెలియని విషయం ఏంటంటే వారు తీసిన గోతిలో వాళ్లే పడుతారు. అందుకే నేను ప్రస్తుతానికి వారిని చూసి మౌనంగా ఉన్నాను. నా పని నేను చేసుకుంటూ వెళ్తున్నాను. కర్మ వాళ్లకు శిక్ష ను ఖరారు చేస్తుందని నమ్ముతున్నాను అంటూ పోస్ట్ చేసింది. ఉన్నట్లుండి శృతి హాసన్ ఇలాంటి పోస్ట్ ను షేర్ చేయడం వెనుక ఉద్దేశ్యం ఏమై ఉంటుందా అంటూ అంతా కూడా జుట్టు పీక్కుంటున్నారు. శృతి హాసన్ వెనుక గోతులు తీయాల్సిన అవసరం ఎవరికి ఉంది.. ఇంతకు శృతి అంతగా కర్మ ను నమ్ముతుందా అంటూ ఆమె అభిమానులు కూడా ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

## "భగవంత్ కేసరి" ఓవర్సీస్ డీల్ పూర్తి..




నందమూరి నటసింహం నందమూరి బాలకృష్ణ హీరోగా కాజల్ అగర్వాల్ హీరోయిన్ గా దర్శకుడు అనీల్ రావిపూడి తెరకెక్కిస్తున్న సాలిడ్ మాస్ యాక్షన్ డ్రామా "భగవంత్ కేసరి" కోసం అందరికీ తెలిసిందే. మరి భారీ అంచనాలు ఉన్న ఈ చిత్రం అయితే ఇప్పుడు షూటింగ్ శరవేగంగా కంప్లీట్ చేసుకుంటూ ఉండగా ఈ చిత్రం కూడ బాలయ్య కెరీర్ లో మరో బిగ్గెస్ట్ గ్రాసర్ గా నిలుస్తుంది అనే రేంజ్ లో అయితే వస్తుంది. ఇక ఇప్పటికే వచ్చిన టీజర్ పోస్టర్ లు అదిరే రెస్పాన్స్ ని అందుకోగా ఇక సినిమా కూడా హ్యాట్రిక్ హిట్ అవుతుంది అని ఫ్యాన్స్ కూడా ధీమాగా ఉన్నారు. ఇక ఈ చిత్రం లేటెస్ట్ గా అయితే ఓవర్సీస్ డీల్ ని లాక్ చేసుకుంది. ఈ చిత్రం యూఎస్ డిస్ట్రిబ్యూషన్ హక్కులు అయితే ప్రముఖ సంస్థ సరిగమ సినిమాస్ వారు కొనుగోలు చేసినట్టుగా కన్ఫర్మ్ చేశారు. మరి ఈ చిత్రానికి అయితే భారీ మొత్తంలో డీల్ కుదుర్చుకున్నట్టుగా తెలుస్తుంది. ఇక ఈ అక్టోబర్ 18 నుంచి అయితే ఈ చిత్రం ప్రీమియర్స్ యూఎస్ లో పడనున్నాయి.

## సౌందర్య చెంపపై కాలు పెట్టడం కష్టం అనిపించింది



సూపర్ స్టార్ రజినీకాంత్ నటించిన తమిళ చిత్రం పడయప్ప ఏ స్థాయి విజయాన్ని సొంతం చేసుకుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆ సినిమా తెలుగు లో నరసింహగా డబ్ అయింది. ఒక తెలుగు సినిమా స్థాయిలో ఇక్కడ కూడా భారీ విజయాన్ని సొంతం చేసుకుని అప్పట్లో వసూళ్ల వర్షం కురిపించింది అనడంలో సందేహం లేదు. ఆ సినిమాకు సంబంధించిన ఆసక్తికర విషయాలను తాజాగా ఒక చిట్ చాట్ లో రమ్యకృష్ణ షేర్ చేసుకున్నారు. సినిమాలో రమ్యకృష్ణ పాత్ర ఎప్పటికి గుర్తుండి పోతుంది. నెగటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో రమ్యకృష్ణ నటించిన విషయం తెల్సిందే. ఎలాగైనా రజినీకాంత్ ను దక్కించుకోవాలనుకునే నీలాంభరి పాత్రలో రమ్యకృష్ణ నటించింది. తాను ప్రేమించిన వ్యక్తిని సౌందర్య పెళ్లి చేసుకోబోతుందని తెలిసి ఆమె రియాక్ట్ అయ్యే సన్నివేశాలు సినిమాకు హైలైట్. సౌందర్య తన పని మనిషి. తన పని మనిషి తాను ప్రేమించిన వ్యక్తిని పెళ్లి చేసుకోవడం తట్టుకోలేక పోతుంది. అప్పుడే సౌందర్య చెంపపై కాలు పెడుతుంది. తన కాలి కింద ఉండేదానికి అంటూ డైలాగ్ చెబుతుంది. ఆ సన్నివేశంను చేసేందుకు రమ్యకృష్ణ మొదట ఒప్పుకోలేదట. కానీ సౌందర్య మరియు దర్శకుడు ఒప్పించి మరీ రమ్యకృష్ణ తో చేయించారట. ఆ సన్నివేశానికి అలా చేయడం చాలా ముఖ్యం. సినిమాలోని నీలాంబరి పాత్ర తీరును ఆ సన్నివేశం చూపిస్తుంది. కనుక అలా చేయడం తప్పులేదని వారు చెప్పడం వల్ల తాను అలా చేయడం జరిగింది... కానీ సౌందర్య కాలుపై నా పాదం పెట్టడం చాలా కష్టం అనిపించిందని రమ్యకృష్ణ అంది. అలా చేసినందుకు అప్పట్లో చాలా మంది నన్ను తిట్టారు అని అప్పటి జ్ఞాపకాలను రమ్యకృష్ణ చెప్పుకొచ్చింది.


మాస్టర్ కీ టీవీ ఛానల్

మీడియాలో స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి ఆహ్వానం

మీ వార్తకు మీరే యజమాని..!

ప్రస్తుతం తెలుగు రాష్ట్రాలలో ఉన్న టీవీ ఛానెల్స్ అన్నీ.. మూడు పొలిటికల్ పార్టీలుగా విడిపోయి వారు ఆయా పార్టీలకు అనుకూలమైన వార్తలను ప్రసారం చేస్తూ ప్రజల సమస్యలను పట్టించుకోవటం లేదు.

ఈ దేశం బాగుండాలని కోరుకునే ప్రతి ఒక్కరి మనోభావాలను, సమస్యలను ప్రతీ రోజు మీరు పంపిన యెడల వాటిని మా ఛానెల్ ద్వారా ప్రసారం చేయబోతున్నాం.

ప్రతి పౌరుడికి మీడియా ద్వారా ఎంపవర్ చేయడమే మా ధ్యేయం. ఈ సాధికారత వల్ల ప్రజలు తమ సమస్యల పట్ల చైతన్యం కలిగి సమాజ శ్రేయస్సుకు చేయూతనివ్వగలుగుతారు.

ఇందుకు మీకు కలిగే లాభాలు :

1. సొంత సమస్యలు గాని, ప్రజా సమస్యలు గాని పరిష్కారం అయ్యే మార్గాలు.
2. నాయకునిగా ఎదిగే అవకాశం
3. మీ ద్వారా వచ్చే ప్రకటనలపై 50 - డిస్కౌంట్.
4. మీ పెట్టుబడి ఎక్కువ రేట్లు అయ్యే అవకాశం.

ఇందుకు మీరు చేయవలసిందల్లా వాటాదారునిగా చేరటమే.

మీరు మీ కుటుంబ సభ్యులందరూ కలిపి స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి రూ. 2 లక్షలు అంతకు మించిన విలువ చేసే వాటాలు తీసుకోవాలి.

మీకు కావాలంటే 2026 వ సంవత్సరం తర్వాత మీ వాటాలను మార్కెట్లో తిరిగి అమ్ముకునే అవకాశం ఉంటుంది.

ప్రస్తుతం కేబుల్ టీవీ ఛానెల్ గా ఉన్న మాస్టర్ కీ టీవీ త్వరలోనే శాటిలైట్ ఛానెల్ గా మారనుంది.

పతి ఒక్కరినీ భాగస్వామ్యులు కావాల్సిందిగా ఆహ్వానిస్తున్నాం. రాజ్యాధికార సాధనకు MAMలో భాగమైన మీడియాను బలోపేతం చేద్దాం.

రండి..! కదలి రండి..!

వివరాలకై సంప్రదించండి...

91549 58315 - 76600 27683


Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.